

# నేటి నిజం

తెలుగు దినపత్రిక





website:www.netinijam.com    E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | మంగళవారం 22-12-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక:119 | పేజీలు:4 | వెల: రూ.1/-


## బుద్ధుడి బోధనలతో ప్రపంచ సవాళ్లను అధిగమించవచ్చు

### ఇండో–జపాన్ సంవాద్‌లో మోడీ ప్రసంగం

న్యూఢిల్లీ,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): గౌతమ బుద్ధుడి బోధనలతో ప్రపంచ సవాళ్లను అధిగమించవచ్చని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. సోమవారం భారత్ – జపాన్ సంవాద్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. వృద్ధి సరళి మానవ కేంద్రిత విధానాన్ని అనుసరించాలన్నారు. ప్రపంచ వృద్ధి చర్చలు కేవలం కొద్ది మధ్య మాత్రమే జరుగరాదని, ఈ అజెండా మరింత విస్తృతం కావాలన్నారు. ఎదుగుదల నమూనాలు మానవ కేంద్రిత విధానాన్ని అనుసరించాలన్నారు. మన పరిసరాలను సామరస్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. మన ఉనికికి మూలస్తంభంగా ఉన్న ప్రకృతితో సామరస్యపూర్వక సహజీవనాన్ని మనం రూపొందించాలని అన్నారు.సంప్రదాయ బౌద్ధ సాహిత్యం, గ్రంథాలతో లైబ్రరీ ఏర్పాటుకు ప్రతిపాదించారు. భారత్‌లోనూ ఇలాంటి సదుపాయాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ఈ మేరకు తగిన సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గ్రంథాలయం వివిధ దేశాల నుంచి బౌద్ధ సాహిత్యం డిజిటల్ కాపీలను సేకరిస్తుందని చెప్పారు. వాటిని అనువధించి బౌద్ధ సన్యాసులు, పండితులకు ఉచితంగా అందుబాటులో ఉండేలా చూడడమే లక్ష్యమన్నారు. ఈ గ్రంథాలయం కేవలం సాహిత్యానికే కాదు పరిశోధన, చర్చలకు వేదికగా ఉంటుందన్నారు. 'సమాజాలు, మానవులు, ప్రకృతి మధ్య నిజమైన సంవాదం' అని ఆయన పేర్కొన్నారు.త్రుత్వం నుంచి సాధికారత వైపు ప్రజలు ప్రయాణించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. సామ్రాజ్యవాదం నుంచి ప్రపంచ యుద్ధం వరకు, ఆయుధ పోటీ నుంచి అంతరిక్షం వరకూ.... ఒకరినొకరు అధిగమించి, దూసుకెళ్లడంలో మునిగిపోయాం. బుద్ధుడు ప్రవచించినట్లు మనం శత్రుత్వం నుంచి సాధికారిత వైపు వెళ్లాలి. ఆయా దేశాల అభివృద్ధి మానవత్వం అన్న స్వభావ ఆధారంగా ముందుకు కదలాలి. శత్రుత్వం శాంతికి బాటలు వేయదు. విధానాల్లో కచ్చితంగా మానవత్వాన్ని జోడించుకోవాలి. ప్రకృతితో, సాటి మానవులతో సామరస్యంగా జీవించాలని మోదీ ఉద్బోధించారు.

ఇంతటి అపురూపమైన బౌద్ధ సాహిత్యానికి ఓ గ్రంథాలయం ఉంటే బాగుంటుందని, కొత్తరకమైన ఆవిష్కరణలన్నీ అభివృద్ధికి బాటలు వేస్తాయన్నారు. బౌద్ధ సాహిత్యానికి, గ్రంథాలకు ఓ గ్రంథాలయం ఉంటే బాగుంటుంది. అదీ భారత్‌లో ఉంటే మరింత బాగుంటుంది. వాటికి అవసరమైన సదుపాలయన్నీ ప్రభుత్వం పక్షాన కల్పిస్తాం. ప్రపంచంలో ఉన్న బౌద్ధ సాహిత్యం మొత్తాన్ని ఒకచోట చేర్చి, వాటికి డిజిటల్ రూపం ఇచ్చి, వివిధ భాషల్లోకి అనువదించి బౌద్ధులకు, బౌద్ధ భిక్షువులకు అందుబాటులో ఉంచితే చాలా బాగుంటుందని మోదీ సూచించారు

## ఢిల్లీని కప్పేసిన మంచుదుప్పటి

న్యూఢిల్లీ,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): దేశ రాజధాని ఢిల్లీని మంచుదుప్పటి కప్పేసింది. కనిష్ట ఉష్ణోగ్రత 3.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఈ సీజన్‌లో ఇదే కనిష్ట ఉష్ణోగ్రతగా భారత వాతావరణ శాఖ తెలిపింది. సప్దర్‌గంజ్ అబ్జర్వేటరీ వద్ద కనీస ఉష్ణోగ్రత 3.9 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయిందని తెలిపింది. ఈ అబ్జర్వేటరీలో ఆదివారం కనిష్టంగా 3.4 డిగ్రీలు.. సాధారణం కంటే ఐదు డిగ్రీలు తక్కువగా ఉందని, గరిష్ట ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి అధికారి తెలిపారు. లోధి రోడ్ వద్ద 3.3 డిగ్రీలకు పడిపోయిందని, పశ్చిమ హిమాలయాల నుండి చలిగాలులు వీస్తున్నాయని అన్నారు. జూఫర్పూర్ వద్ద శుక్రవారం కనిష్ట ఉష్ణోగ్రత 2.7 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది.

## ఉగాది నుంచి వరంగల్‌లో రోజూ తాగునీటి సరఫరా : మంత్రి కేటీఆర్



హైదరాబాద్,డిసెబర్21(ఆర్ఎన్ఎ): వచ్చే ఉగాది నుంచి వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజూ తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర పురోగతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. మరింత వేగంగా వరంగల్ అభివృద్ధికి ప్రణాళికతో ముందుకెళ్లాలని కేటీఆర్ సూచించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌పై ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ప్రగతి భవన్‌లో జరిగిన ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్, మున్సిపల్ శాఖ, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శులు, జిల్లా కలెక్టర్‌తో పాటు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును మంత్రి కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ..

కార్పొరేషన్ పరిధిలో నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఇండ్ల పురోగతిపై కేటీఆర్ సమీక్షించారు. ఇప్పటికే దాదాపు 800 ఇండ్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. త్వరలోనే లబ్దిదారులకు ఇండ్లు అందించే కార్యక్రమం చేపడుతామని మంత్రులు చెప్పారు. పట్టణ ప్రగతిలో భాగంగా చేపట్టిన వైకుంఠధామాల నిర్మాణం, అర్బన్ పార్కులు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం వంటి కార్యక్రమాలను కార్పొరేషన్ పరిధిలో కొనసాగించాలన్నారు. వరంగల్ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రులు ఎర్రబెల్లి

దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. వరంగల్ కార్పొరేషన్‌కు ప్రభుత్వం ప్రతి ఏడాది బ్జడెట్‌లో రూ. 300 కోట్లు కేటాయిస్తోందన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తున్న సీఎం కేసీఆర్‌కు మంత్రులు ధన్యవాదాలు తెలిపారు.

## బ్రిటన్ నుంచి విమానాల రద్దు

### నేటి అర్థరాత్రి నుంచి నెలాఖరు వరకు నిషేధం

### కొత్త రకం వైరస్ విజృంభణతో

### కేంద్రప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): బ్రిటన్‌లో కొత్త రకం కరోనా వైరస్ శరవేగంగా వ్యాప్తిస్తున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. యుూకె నుంచి వచ్చే విమానాలపై తాత్కాలికంగా నిషేధం విధించింది. ఈ నెల 22వ తేదీ రాత్రి నుంచి డిసెంబర్ 31 వతేదీ అర్థరాత్రి వరకు యూకే నుంచి వచ్చే విమానాలకు అనుమతి లేదు అని కేంద్ర విమానయాన శాఖ వెల్లడించింది. ఇప్పటికే ఫ్రాన్స్, జర్మనీ, బెల్జియం, కెనడా, ఇటలీ, ఆస్ట్రియావంటి దేశాలు యూకే నుంచి వచ్చే విమానాలను నిషేధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం యూకే నుంచి వస్తున్న విమానాల్లో ఉన్న ప్రయాణికులకు ముందు జాగ్రత్త చర్యగా ఆర్టీ–పీసీఆర్ టెస్ట్‌ను తప్పనిసరి చేసినట్లు కూడా విమానయాన శాఖ వెల్లడించింది. ఇప్పటికే యూకే నుంచి బయలుదేరిన విమానాలు లేదా డిసెంబర్ 22, రాత్రి 11.59 గంటలలోపు వచ్చే విమానాల్లో ప్రయాణికులకు ఈ టెస్ట్‌ను తప్పనిసరి చేశారు.

బ్రిటన్‌లో కరోనా వైరస్ కొత్త వేరియంట్ వణికిస్తోంది. పరిస్థితి చేయిదాటి పోయిందంటూ ఏకంగా ఆ దేశ ఆరోగ్య శాఖ మంత్రే చెప్పడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో యూకే నుంచి వచ్చే విమానాలపై పలుదేశాలు నిషేధం విధించాయి. కరోనా కొత్త వేరియంట్ తమ దేశాల్లో అడుగుపెట్టకుండా వీళ్లు ముందు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు భారత ప్రభుత్వం కూడా యూకే విమానాలపై నిషేధం విధించాలని ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజీవ్రాల్ కోరారు. తక్షణమే ఈ నిర్ణయం తీసుకోవాలంటూ సోమవారం ఆయన ట్వీట్ చేశారు. బ్రిటన్‌లో కరోనా వైరస్ కొత్త మ్యుటేషన్ వచ్చింది. ఇది చాలా వేగంగా వ్యాపిస్తోంది. అందుకే యూకే నుంచి వచ్చే అన్ని విమానాలను వెంటనే నిలిపివేయాలి అని కేజీవ్రాల్ ఆ ట్వీట్‌లో కోరారు. ఇదే అంశంపై చర్చించడానికి సోమవారం కేంద్ర ఆరోగ్య శాఖ సమావేశం కాబోతున్నది.

## బ్రిటన్‌లో కొత్త తరహా స్ట్రెయిన్

### ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న కేంద్రమంత్రి

### విమానరాకపోకలను నిషేధించిన కేంద్రం

న్యూఢిల్లీ,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): బ్రిటన్‌లో కొత్త స్ట్రెయిన్ వైరస్ తీవ్రంగా కలవరపెడుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రి హర్షవర్ధన్ స్పందించారు. ప్రజలెవరూ భయపడాల్సిన అవసరం లేదని, కేంద్ర ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని భరోసా కల్పించారు. అయితే బ్రిటన్ నుంచి విమానాల రాకపోకలను మంగళవారం నుంచి నిసేధించింది. బ్రిటన్ లో వచ్చిన కొత్త స్ట్రెయిన్ వైరస్‌పై ప్రభుత్వం అలర్ట్‌గా ఉందని హర్షవర్ధన్ ప్రకటించారు. ఈ సమయంలో ఊహాలు, ఆలోచనలు, భయాందోళనలు పడకండి. ప్రభుత్వం అప్రమత్తంగానే ఉంది. గత సంవత్సరం నుంచి ప్రజల ఆరోగ్యం దృష్ట్యా, శ్రేయస్సు దృష్ట్యా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటూనే ఉన్నాం. నన్ను అడిగితే మాత్రం... భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేనేలేదని కేంద్ర మంత్రి హర్షవర్ధన్ స్పష్టం చేశారు. ÷రిళిజుకు దాదాపు 1100 మంది ప్రాణాలను బలిగొన్న కరోనా మహమ్మారి పీడ విరగడైందని బ్రిటన్‌వాసులు కుదుటపడేలోపే.. ఆ వైరస్ కొత్తగా కొమ్ములు, కోరలు తొడుక్కుని మరోమారు విరుచుకుపడుతోంది! వైరస్ దెబ్బకు ఇప్పటికే రెండుసార్లు అల్లాడిపోయిన బ్రిటన్‌ను ఈ కొత్త స్ట్రెయిన్ తీవ్రంగా కలవర పెడుతోంది. ఈ ఏడాది మొదట్లో వ్యాప్తిచెందిన రకంతో పోలిస్తే.. 70 శాతం వేగంగా వ్యాప్తి చెందుతూ ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం ఉత్తర ఐర్లండ్ మినహా యూకే మొత్తం ఈ కొత్త స్ట్రెయిన్ వ్యాపించింది. దీని గుర్తింపు కూడా క్లిష్టంగా ఉంటోందని వైద్యులు చెబుతున్నారు. ఈ కొత్త స్ట్రెయిన్‌కు బ్రిటన్ శాస్త్రవేత్తలు 'వీయూఐ 202012/01'గా పేరు పెట్టారు. వాస్తవానికి కొన్ని రోజులుగా బ్రిటన్‌లో పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయి.

బ్రిటన్‌లో విస్తరిస్తున్న కొత్త కరోనా వైరస్‌పై కేంద్రం అప్రమత్తంగా ఉందని ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్ తెలిపారు. దీనిపై భయపడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. బ్రిటన్‌లో కొత్త వైరస్‌ను గుర్తించడంతో పాటు అతి వేగంగా వ్యాప్తి చెందుతుందని వచ్చిన అంచనాల నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం లాక్‌డౌన్ విధించింది. దీంతో కెనడా, సౌదీ అరేబియాతో పాటు పలు యూరోపియన్ యూనియన్ దేశాలు విమాన రాకపోకలపై నిషేధం విధించాయి. దీనిపై హర్షవర్ధన్ స్పందిస్తూ.. ఊహాత్మక పరిస్థితులు, ఊహాజనిత చర్చలు, ఊహాత్మక భయాందోళనలతో ఇబ్బంది పడొద్దని, కేంద్రం అప్రమత్తంగా ఉందని, ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఇండియా సైన్స్ ఫెస్టివల్స్ కార్యక్రమంలో తెలిపారు. విమాన రాకపోకలపై నిర్ణయం గురించి ప్రశ్నించగా... అంతగా భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ట్వీట్ చేసిన కొద్ది సేపటికే ఆయన ఈ వివరణ ఇచ్చారు. కరోనా విజృంభిస్తున్న బ్రిటన్‌లో కొత్త వైరస్ విజృంభించిందని, యుకెకు అన్ని విమాన రాకపోకలపై తక్షణమే నిషేధం విధించాలని ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## తెలంగాణలో గ్రీన్ కారిడార్లుగా రోడ్ల అభివృద్ధి

### రూ.13,169 కోట్లతో 766 కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధి

### పలు రోడ్లను జాతికి అంకితంచేసిన నితిన్ గడ్కరీ

### కొత్తగా పలురోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన

సంగారెడ్డి,డిసెంబర్21(నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలో పలు రోడ్లను గ్రీన్ కారిడార్‌గా నిర్మిస్తున్నామని కేంద్రమంత్రి న ఇతిన్ గడ్కరీ చెప్పారు. రాష్ట్రంలో జాతీయ రహదారులకు కేంద్ర నితిన్ గడ్కరీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.13,169 కోట్లతో 766 కిలోమీటర్ల మేర రహదారులను అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో భాగంగా చేపట్టిన 14 రహదారుల్లో 6 ప్రాజెక్టులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతికి అంకితం చేయడంతోపాటు మరో 8 నూతన రహదారులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు వీకే సింగ్, కిషన్ రెడ్డి,రాష్ట్ర మంత్రి ప్రశాంత్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి వరంగల్‌లోని ఆరేపల్లి వరకు నిర్మించిన జాతీయ రహదారి 163ను ప్రారంభించారు. దీంతోపాటు సూర్యాపేట–నల్లగొండ జిల్లాల్లో నిర్మించిన రోడ్లు, వికారాబాద్–నారాయణ్‌పేట జిల్లాల్లో, హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి మెదక్ రూటును, ఆత్మకూర్–పస్రా సెక్షన్‌లో 34 కి.మీ. మేర నిర్మించిన రోడ్డు, మహదేవ్‌పూర్–భూపాలపల్లి సెక్షన్‌లో కొత్తగా నిర్మించిన రోడ్లను జాతికి అంకితం చేశారు. అదేవిధంగా సూర్యాపేట–ఖమ్మం, మంచిర్యాల–రేప్లలెవాడ, రామ్సన్‌ప్లలె–మంగళూరు, కంది–రామ్సన్‌ప్లలెతోపాటు మరికొన్ని రహదారుల పనులకు శంకుస్థాన చేశారు. నర్సాపూర్– బోధన్ జాతీయ రహదారిని కూడా గడ్కరీ ప్రారంభించారు. వీటిలో 6 జాతీయ రహదారులను జాతికి అంకితం చేయనున్నారు. మరో 8 జాతీయ రహదారుల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. 370 కిలోమీటర్ల విస్తీర్ణంలో 3 వేల 717 కోట్లు విలువైన ఆరు ప్రాజెక్టులను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ జాతీకి అంకితం చేసారు.భారత్ మాల పరియోజన కింద, దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో 1400 కిలోమీటర్ల జాతీయ రహదారులను రాష్ట్రంలో భారత్ మాల పరియోజనంలో భాగంగా అభివృద్ధి చేస్తున్నారు. అదనంగా, భారత్ మాల సెకండ్ ఫేస్ కింద 750 కిలోమీటర్ల ఎక్స్ ప్రెస్‌వేలను కూడా డెవలప్ చేయనున్నారు.

తెలంగాణలో జాతీయ రహదారుల పొడవు

2014 మే నెలకి ముందు ఉన్న 2 వేల 511 కి.మీ నుంచి ఇప్పుడు 3 వేల 910 కిలో మీటర్లకు పెరిగింది. అనంతరం గడ్కరీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును సీఎం కేసీఆర్ ప్రోత్సహించడంపై సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నుంచి ఇంధనం తయారీ పెంచడంపై దృష్టిసారించాలని అన్నారు. దేశంలో పెట్రోలియం కోసం రూ.8 లక్షల కోట్లు ఖర్చుచేస్తున్నామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రూ.13,169 కోట్ల నిధులతో 766 కి.మీల నేషనల్ హైవేలకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో రోడ్లు అభివృద్ధి చెందడం వల్ల రైతులు కూడా తమ పంట ఉత్పత్తులను రైతులు ఎక్కడైనా అమ్ముకోవచ్చన్నారు. రోడ్ల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెచ్చిందని అన్నారు. భారత్ మాల ప్రాజెక్టు ఫేజ్ –1 కింద 1076 కి.మీలకి రూ. 24 వేల కోట్లు కేంద్రం ఖర్చు చేస్తున్నా.. తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా భూమిని సమీకరించలేదన్నారు. తెలంగాణలో నేషనల్ హైవేలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వేగంగా భూ సేకరణ పూర్తిచేయాలన్నారు. ఆధ్యాత్మిక కేంద్రం యాదాద్రితో పాటు టూరిజం సిటీ వరంగల్ కు పూర్తి సీసీ 4 లైన్ రోడ్ నిర్మాణం అవుతుందన్నారు. దీనివల్ల టూరిజం అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణలో నిర్మాణం అవుతున్న నేషనల్ హైవేల వల్ల అన్ని అనుబంధ రంగాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

## పోలీసుల అదుపులో కాల్‌మనీ నిర్వాహకులు

### సునీల్ ఆత్మహత్యతో రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు

హైదరాబాద్,డిసెంబర్21(ఆర్ఎన్ఎ):రాజేంద్రనగర్ కాల్‌మనీ బాధితుడు సునీల్ ఆత్మహత్య కేసులో నలుగురు అనుమానితులను సైబర్‌క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నలుగురిని పోలీసులు విచారిస్తున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలో ఒక్కరోజు వందకు పైగా కేసులు నమోదు కావడంతో.. బెంగళూరు, ఢిల్లీ, ముంబైకి ప్రత్యేక పోలీసు బృందాలు వెళ్లాయి. ఇన్‌స్టాంట్ లోన్ యాప్ నిర్వాహకుల కోసం పోలీసులు వేగ కొనసాగిస్తున్నారు. కాల్స్ చేసి బెదిరిస్తున్న కాల్ సెంటర్లను గుర్తించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. బెంగళూరు, ఢిల్లీ నుంచి కాల్స్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లో ఒక యాప్ నిర్వాహకుడి డాటాను పోలీసులు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్ మంగళగిరి సమీపంలోని నవులూరు ప్రాంతానికి చెందిన పండిటి సునీల్ (28).. రాజేంద్రనగర్ కిస్మత్‌పూర్ ఓంనగర్ కాలనీలో ఉంటున్నాడు. రూ.70 వేల అప్పు తీర్చలేక.. లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు భరించలేక.. సునీల్ ఆత్మహత్య చేసుకున్న విషయం

## జమిలి ఎన్నికలకు ఆదేశిస్తే తాము సిద్ధమే

### ఎన్నికల ప్రధాన కమిషనర్ అరోరా కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,డిసెబర్21(ఆర్ఎన్ఎ): ఒకే దేశం.. ఒకే ఎన్నిక నినాదం చాలా రోజులుగా వినిపిస్తున్న తరుణంలో ముఖ్య ఎన్నికల కమిషనర్ కీలక ప్రకటన చేశారు. ఈ మధ్యే ప్రధాని నరేంద్ర మోదీ కూడా మరోసారి ఈ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై చర్చించడానికి ఏమీ లేదని, జమిలీ ఎన్నికలు దేశానికి అవసరమని ఆయన అన్నారు. మరి దీనిపై ఎన్నికల సంఘం ఏమంటుందన్న ఆసక్తి చాలా మందిలో నెలకొన్నది. దీనిపై తాజాగా ఎన్నికల సంఘం ప్రధాన అధికారి సునీల్ అరోరా స్పందించారు. ఓ న్యూస్ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక అంశం గురించి మాట్లాడారు. తాము జమిలీ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని, చట్టంలో తగిన సవరణలు చేస్తే ఒకే దేశం, ఒకే ఎన్నిక నిర్వహించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై ఎన్నికల సంఘం తనకుతానుగా నిర్ణయం తీసుకోలేదని సునీల్ అరోరా అన్నారు. ఇక వచ్చే ఏడాది ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరిగే నాటికి డిజిటల్ ఓటర్ ఐడీ కార్డులు ఇచ్చే అంశంపై కూడా ఆయన స్పందించారు. ఇది ప్రతిపాదన దశలో లేదని అరోరా చెప్పారు. యువత, చదువుకున్న వారిని లక్ష్యంగా చేసుకొని తాము ఈ డిజిటల్ కార్డ్ సౌకర్యాన్ని తీసుకురావాలని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్డుల్లో అవసరమైన సమాచారంతో కూడిన క్యూఆర్ కోడ్ ఉంటుందని చెప్పారు. అందరికీ ఈ సౌకర్యాన్ని అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, వచ్చే ఆర్థిక సంవత్సరం లేదా ఈ ఆర్థిక సంవత్సరంలోనే దీనిని ప్రారంభించనున్నట్లు సునీల్ అరోరా తెలిపారు.

## చెన్నూర్ పట్టణాభివృద్ధికి కృషి : ప్రభుత్వ విప్ బాల్క సుమన్

మంచిర్యాల, డిసెంబర్ 21: నియోజకవర్గ కేంద్రమైన చెన్నూర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. సోమవారం చెన్నూర్ పట్టణంలో ఆయన మార్నింగ్ వాక్ చేసి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. పెద్ద చెరువుపై కాలినడకన కలియదిరుగుతూ మినీ ట్యాంకు బండ్ నిర్మాణాన్ని పరిశీలించారు.

అధికారులకు పలు సలహాలు, సూచనలు అందించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో రూ.13 కోట్లతో జలాల్ పెట్రోల్ పంపు నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు చేపడుతున్న ప్రధాన రహదారి విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించారు. తెలంగాణ తల్లి విగ్రహం, అంబేద్కర్ చౌరస్తా జంక్షన్ల సుందరీకరణ పనులను పరిశీలించారు. పట్టణంలోని పలు ప్రాంతాలకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## చరిత్రలో నేటినిజం



కం॥ శారద జ్ఞానమ్ము నొసగ
నీరద వర్షమ్ము నొసగ– నిష్ఠామతియౌ
'శారద' వైరాగ్య మొసగి
కోరిక నందినది 'రామకృష్ణుని సతియై' !!

(డిసెంబర్ 22 శారదాదేవి జన్మతిథి...)

–రాధశ్రీ

సెల్: 9494481210



## ఆడ బిడ్డలకు అండగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం



వికారాబాద్, డిసెంబర్ 21 : కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ అడబిడ్డలకు అండగా ఉంటుందని, కులాలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.

సోమవారం మోమిన్‌పేట మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు, క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుదన్నారు.

గతంలో పేద ప్రజలు ఆడపిల్లల పెండ్లిళ్లు చేయాలంటే భయపడేవారని, నేడు ఆ పరిస్థితి లేదని పిల్లల పెండ్లిళ్లకు కేసీఆర్ పెద్దన్న వలే అదుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కరోనా కొత్తరకం ఆందోళనలు

నేటినిజం

మంగళవారం 22-12-2020

కరోనా కొత్తరూపంలో విస్తరిస్తోందన్న వార్తలు ప్రపంచాన్ని మరింత ఆందోళనకు గురిచేసేవిగా ఉన్నాయి. ఓ వైపు టీకా పరిశోధనలు ముగింపు దశకు చేరుకుని..మరికొన్ని రోజుల్లో అంటే నూతన సంవత్సరంలో టీకా వస్తోందన్న వార్తలు ఆశలను చిగురింప చేశాయి. అయితే ఇప్పుడు కొత్తరకం వైరస్ వల్ల ఈ ప్రయోగాలు విఫం అవుతాయేమో అన్న ఆందోళన కులుగుతోంది. ప్రధానంగా లండన్‌లో మళ్లీ వైరస్ విజృంభణ ఆందోళన కలిగించేదిగా ఉంది. అయితే భారత్ లో కరోనా ఉధృతి చాలావరకు తగ్గింది. ప్రజలు సాధారణ స్థితిలో తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు. మాస్కుఉల దరించడం, సానిటైజర్ వాడడం వంటివి అలవాటు చేసుకున్నారు. కరోనా ఉధృతి తగ్గుతున్న సమయంలో కరోనా వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తుందన్న ఆశలు చిగురిస్తున్నాయి. అయితే కరోనా వ్యాక్సిన్ ఎప్పటి నుంచి అందుబాటులోకి వస్తుంది అనే దానిపై ఖచ్చితమైన తేదీని కేంద్రం చెప్పడం లేదు. జనవరి నుంచి దేశంలో వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నది. టీకా సామర్థ్యం, భద్రతకే ప్రాధాన్యత ఇస్తామని, పూర్తిస్థాయిలో పరీక్షించిన తరువాతే అనుమతులు ఇస్తామని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్‌ఇటీవల పేర్కొన్నారు. వ్యాక్సిన్ అందుబాటు లోకి వచ్చిన తరువాత ముందు నుంచి 7 నెలల్లో దేశంలోని 30 కోట్ల మంది వ్యాక్సిన్ అందిస్తామని కేంద్రం మరోసారి స్పష్టం చేసింది.ఇదే క్రమంలో ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సిన పంపిణీకి ఆయా దేశాలు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. రోజుకు దాదాపు 1100 మంది ప్రాణాలను బలిగొన్న కరోనా మహమ్మారి పీడ విరగడైం దని బ్రిటన్‌వాసులు కుదుటపడేలోపే..ఆ వైరస్ కొత్తగా కొమ్ములు, కోరలు తొడుక్కుని మరోమారు విరుచుకు పడుతోంది! వైరస్ దెబ్బకు ఇప్పటికే రెండుసార్లు అల్లాడిపోయిన బ్రిటన్‌ను ఈ కొత్త స్ట్రెయిన్ తీవ్రంగా కలవర పెడుతోంది. ఈ ఏడాది మొదట్లో వ్యాప్తిచెందిన రకంతో పోలిస్తే.. 70 శాతం వేగంగా వ్యాప్తి చెందు తూ ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం ఉత్తర ఐర్లండ్ మినహా యూకే మొత్తం ఈ కొత్త స్ట్రెయిన్ వ్యాపించింది. దీని గుర్తింపు కూడా క్లిష్టంగా ఉంటోందని వైద్యులు చెబుతున్నారు. వాస్తవానికి కొన్ని రోజులుగా బ్రిటన్‌లో పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయి.

గత ఐదు రోజుల్లో లక్షపైనే కేసులు నమోదవగా.. వాటిలో ఎక్కువ శాతం కేసులకు కొత్త స్ట్రెయినే కారణమని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పరిస్థితి చేయి దాటిందంటూ ఆరోగ్య శాఖ మంత్రి మ్యాట్ హాంకాక్ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే.. గతంలో యూకేలో వ్యాప్తిచెందిన రకంతో పోలిస్తే ఈ స్ట్రెయిన్ అంత ప్రాణాంతకం కాదంటున్నారు. నమోదవుతున్న మరణాల సంఖ్యే ఇందుకు నిదర్శనం. క్రిస్మస్ రానుండటంతో.. ఆంక్షలను ఐదు రోజులపాటు ఎత్తివేయాలని బ్రిటన్ ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ భావించారు. కానీ, వైరస్ జన్యు పరివర్తన పరిణామాలపై శనివారం ఆరోగ్య నిపుణులతో సమావేశం అయ్యాక ఆ ఆలోచన విరమించుకున్నారు. అయితే డిసెంబరు 30 వరకు ఇంగ్లండ్ వ్యాప్తంగా క్రిస్మస్ సందర్భంగా జనం గుమిగూడకుండా ఆంక్షలను అమల్లోకి తెచ్చారు.లాక్‌డౌన్, ఆంక్షలతో కోటిన్నర మందిపైగా తమతమ ప్రాంతాలకే పరిమితం కావాల్సి ఉంటుంది. లండన్ నుంచి ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా చూసేందుకు రైల్వే స్టేషన్లలో అదనపు బలగాను దించారు. కాగా, తమ దేశంలోని పరిస్థితిని ఎప్పటికప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో)కు చేరవేస్తున్నామని.. తమదగ్గరున్న సమాచారాన్ని ఇస్తున్నామని ఇంగ్లండ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ క్రిస్ విట్టీ తెలిపారు. కొత్త స్ట్రెయిన్ మరణాలు పెరిగేందుకు కారణమవుతుందనేందుకు నిర్దిష్ట ఆధారాలేమే లేవన్నారు.బ్రిటన్‌లో పరిణామాలను గమనించిన యూరప్ దేశాలు అక్కడినుంచి వచ్చే విమాన సర్వీసులను రద్దు చేస్తున్నాయి. నెదర్లాండ్స్ జనవరి 1 వరకు నిలిపివేసింది. బెల్జియం రైళ్లనూ ఆపేసింది. బ్రిటన్‌తో పాటు వైరస్ కొత్త స్ట్రెయిన్ ప్రభావం

తీవ్రంగా ఉన్న దక్షిణాఫ్రికా నుంచి కూడా విమానాల రాకను ఆపాలని జర్మనీ ఆలోచిస్తోంది. ఫ్రాన్స్, ఇటలీ, ఆస్ట్రేలియా కూడా ఇదే బాటలో ఉన్నాయి. ఆస్ట్రేలియాలో అత్యధిక జనాభా ఉన్న సిడ్నీ నగరం ఐసోలేషన్‌కు వెళ్లింది.

ఇక్కడ కొన్ని రోజులుగా పాజిటివ్‌లు వస్తున్నాయి. కేసులు 70కి చేరాయి. దీంతో సిడ్నీ నుంచి వచ్చేవారిని అనుమతించకూడదని విక్టోరియా, క్వీన్స్‌ల్యాండ్, ఉత్తర టెరిటరీ రాష్ట్రాలు నిర్ణయించాయి. అమెరికాలో కరోనా విజృంభణకు హద్దు అదుపు ఉండటం లేదు. లక్ష, రెండు లక్షలు, మూడు లక్షలు పోయి ఏకంగా 4 లక్షల కేసులు వచ్చాయి. మరో 2,756 మంది చనిపోయారు.సీడీసీ లెక్కల ప్రకారం అమెరికాలో ఇప్పటివరకు ఒక్క రోజులో వచ్చిన అత్యధిక కేసులు 2.44 లక్షలు. జాన్ హాప్కిన్స్ వర్సిటీ గణాంకాల ప్రకారం ఇంతకు ఎక్కువే వచ్చాయి. ప్రపంచమంతటా వ్యాక్సిన్ సీజన్ మొదలైందను కుంటున్న తరుణంలో ఇలా అకస్మాత్తుగా వాతావరణం మారిపోయింది. అందరికన్నా ముందు అనుమతులు పొందిన ఫైజర్ సంస్థ బ్రిటన్‌లో టీకాలివ్వడం కూడా మొదలుపెట్టింది. అయితే ఇప్పుడు మారిన పరిస్థితులు దానికి కొత్త సవాళ్లానున్నాయి. మరో వారం రోజుల్లో 91వ ఏట అడుగుపెట్టనున్న మహిళ మార్గరెట్ కీనన్ ప్రపంచంలో టీకా తీసుకున్న తొలి వ్యక్తిగా నమోదయ్యారు. 80 ఏళు పైబడిన వారికీ, కరోనా సోకితే ముప్పు అధికంగా వుండే అవకాశం వున్నవారికి తొలి దశలో ప్రాధాన్యమిస్తామని బ్రిటన్ ప్రక టించింది. ఇప్పుడు టీకాలు తీసుకుంటున్నవారికి మూడు వారాల తర్వాత రెండో డోసు అందిస్తారు. తీసుకునేవారి వయసునుబట్టి కాస్త హెచ్చుతగ్గులున్నా, మొత్తంమీద దీని సామర్థ్యం రేటు 95 శాతమని సంస్థ చెబుతోంది. మరోపక్క అమెరికా సైతం దాన్ని అనుమతించేందుకు రెడీ అవుతోంది. ఈ వారాంతంలో అక్కడ కూడా టీకాల కార్యక్రమం ప్రారంభమవుతుంది. దాన్ని మన దేశంలో అందించడానికి కూడా ఫైజర్ అనుమతి కోరుతోంది. ఇంకా ఆస్ట్రాజెనెకా, మోడెర్నా, ఆక్స్‌ఫర్డ్ తదితర ఫార్మస్థీలు రూపొందించిన వ్యాక్సిన్‌లు తుది దశ పరీక్షల్లోవున్నాయి. భారత్ బయోటెక్, సీరమ్ సంస్థలు తమ టీకాలకు అత్యవసర అనుమతులివ్వాలని కేంద్ర ఔషధాల ప్రమాణ నియంత్రణ సంస్థను కోరాయి. అయితే మరింత డేటా అవసరమని సీడీఎస్‌సీఓ తెలిపింది. మన దేశంలో ఇప్పటికైతే అత్యవసరంగా అనుమతించే విధానం లేదు. వ్యాక్సిన్‌వల్ల కలిగే లబ్ధి, తలెత్తగల సమస్య మధ్య వుండే నిష్పత్తి ఆధారంగా మాత్రమే ఇంతవరకూ అనుమతులిస్తున్నారు. భారత్ బయోటెక్, సీరమ్‌ల వ్యాక్సిన్‌ల విషయంలో ఆచితూచి వ్యవహరించాలన్న అభిప్రాయమే ఔషధ నియంత్రణ డైరెక్టర్ జనరల్‌కు వున్నట్టుంది. కనుకనే ఆ రెండు వ్యాక్సిన్‌లూ ఇంకా పరిశీలన దశలోనే వున్నాయి. మొత్తంగా ఇప్పుడు కొత్తగా వస్తున్న ముప్పును కూడా పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగాల్సి ఉంది.

## వికారాబాద్‌లో రేపు ట్రైబల్ సమస్యలపై సదస్సు

వికారాబాద్,డిసెంబర్21(ఆర్‌ఎన్‌ఎ): రాష్ట్రంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్, బ్యాక్‌లాక్ పోస్టుల భర్తీ , పోడు భూముల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై 23న వికారాబాద్‌లో ట్రైబల్ ఫెడరేషన్ సభను నిర్వహించబోతున్నారు. తండాలను పంచాయతీలుగా, రెవెన్యూ గ్రామాలుగా గుర్తిస్తామన్న సీఎం కేసీఆర్ మాట తప్పారని అఖిల భారత గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంపీ రవీందర్ నాయక్ విమర్శించారు. అర్హులైన గిరిజన రైతులకు మూడెకరాల భూమి , డబుల్ బెడ్రూం ఇళ్లు, జిల్లాకో గిరిజన భవనం, ఐటీడీఓ ఏర్పాటు, ప్రత్యేక ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, గిరిజన సమరయోధులను పార్యాంశాల్లో చేర్చాలని, గిరిజన మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ఏఐటీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 23న వికారాబాద్ లో ఆల్ ఇండియా ట్రైబల్?ఫెడరేషన్?సభను నిర్వహిస్తున్నామని ప్రకటించారు.

## ఏపిలో పెట్టుబడులకు అనుకూలంగా వాతావరణం

### జపాన్ కంపెనీ పెట్టుబడుల ప్రకటనతో యువతలో ఉత్సాహం

అమరావతి,డిసెంబర్21(ఆర్‌ఎన్‌ఎ): ఏపిలో మెల్లగా విదేశీ పెట్టుబడులకు అవకాశాలు వస్తున్నాయి. ఇటీవలి వరకు స్తబ్దుగా ఉన్న పరిస్థితులు ఇప్పుడు అనుకూలంగా మారుతున్నాయి. రాజధాని రగడతో కొంత స్తబ్దత ఏర్పడ్డా మళ్లీ పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా జపాన్ కంపెనీలను ఆకర్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రాష్ట్ర కార్యనిర్వాహక రాజధానిగా ప్రకటించబడ్డ విశాఖపట్నంలో 10లక్షల చదరపు అడుగుల్లో జపనీస్ ఎన్‌క్లేవ్ నిర్మాణం చేపడుతున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి తెలిపారు. డీపీఐఐటీ, సీఐఐ ఆధ్వర్యంలో జరిగిన భాగస్వామ్య సదస్సు–2020 పాల్గొన్న పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామం అన్నారు. చైనా నుంచి రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టే జపాన్ కంపెనీలకు ప్రత్యేక రాయితీలిస్తున్నట్లు ఆయన చెప్పారు. జపాన్ పెట్టుబడుల కోసం ప్రత్యేకంగా జపాన్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఏటీసీ టైర్స్, యోకోహామా గ్రూప్ వంటి ప్రఖ్యాత పరిశ్రమలున్నట్లు చెప్పారు. ఇప్పటికే శ్రీ సిటీలో భారీ స్థాయిలో జపాన్‌ఇండస్ట్రియల్ టౌన్ షిప్ నిర్మించింది. అలాగే ఏటీసీ టైర్స్, యొకోహామా గ్రూప్ వంటి ప్రఖ్యాత పరిశ్రమలు పెట్టబడులు పెట్టాయి. ఒక్క వాహనాల టైర్ల తయారీలోనే 2000 మందికి ఉపాధి, యువతకు శిక్షణ అందించేందుకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం శ్రీ సిటీలో 150 నుంచి 200 మంది జపనీయులున్నారన్నారు. ప్రత్యేకంగా జపనీయుల కోసం చిత్తూరు జిల్లాలో జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్ షిప్ నిర్మిస్తున్నమని.. దీంతో పాటే విశాఖలో జపనీస్ ఎన్ క్లేవ్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కోల్‌కతా నుంచి కన్యాకుమారి వరకు వున్న 2,500 కి.మీ తూర్పు తీర ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ఈస్ట్ కోస్ట్ ఎకనామిక్ కారిడార్‌ను మూడు దశల్లో అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది. అందులో భాగంగా తొలి దశలో విశాఖ చెన్నై కారిడార్ అభివృద్ధి చేస్తోంది జపాన్ ఇంటర్నేషనల్ కో–ఆపరేషన్ ఏజన్సీ నేతృత్వంలో కృష్ణపట్నం కేంద్రంగా నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ , ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ భాగస్వామ్యం ద్వారా చెన్నై–బెంగళూరు పారిశ్రామిక కారిడార్ భివృద్ధికి రూ.1300 కోట్లు కేటాయించింది.ఇక రాష్ట్ర ప్రభుత్వం విశాఖను లక్ష్యంగా చేసుకొని పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే సాగరనగరాన్ని రాష్ట్ర పరిపాలనా రాజధానిగా ప్రకటించింది. అందుకు అనుగుణంగానే విశాఖ నుంచే పెట్టుబడులను ప్రమోట్ చేస్తోంది. జపాన్ ఉత్పత్తులకు ప్రపంచంలో మంచి పేరుండటం, అలాంటి సంస్థలు ఏపీకి వస్తే రాష్ట్రం పేరు ప్రపంచస్థాయిలో మార్మోగుతుందని భావిస్తోంది. విశాఖకు రోడ్డు, వాయు, జలమార్గాల ద్వారా మెరుగైన రవాణా సౌకర్యాలుండటంతో పాటు భూములు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అనువుగా ఉండటం ప్లస్ పాయింటని నిపుణులు చెప్తున్నారు

## పేదలందరికీ ఇళ్లు పథకానికి పాలనానుమతి

### 25న ప్రారంభించేందుకు రంగం సిద్ధం

విజయవాడ ,డిసెంబర్21(ఆర్‌ఎన్‌ఎ): ఆంధ్రప్రదేశ్‌లో 'నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు' పథకం కింద పేదలకు ఇచ్చే ఇళ్ల నిర్మాణాన్ని డిసెంబర్ 25న చేపట్టనున్నారు. డిసెంబర్ 25 నుంచి జనవరి 7 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది. అన్ని నియోజకవర్గాల్లో ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణం కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు పాల్గొంటారు. మొత్తంగా 30.75 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలు అందించనున్నారు. రూ.23,535 కోట్ల విలువైన ఇళ్ల స్థలాలను పంపిణీ చేయనున్నారు. కోర్టు కేసులు కారణంగా ఇళ్ల స్థలాలు ఇవ్వలేక పోతున్న ప్రాంతాల్లో లబ్ధిదారులుగా ఎంపికైన వారికి, కేసులు పరిష్కారం కాగానే పట్టా ఇస్తామంటూ లేఖ ఇవ్వాలని నిర్ణయించారు. వచ్చే మూడేళ్లలో 28.3 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళిక వేసింది. పట్టాలు ఇచ్చిన ప్రాంతాల్లో డిసెంబర్ 25నే 15.6 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభించ నున్నారు. 175 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి 8,914 ఇళ్లు చొప్పున పనులు ప్రారంభించనున్నారు. 8,838 కొత్త లే అవుట్లలో 11.26 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రెండో దశలో 12.7 లక్షల ఇళ్ల నిర్మాణం చేపడతారు. టిడ్కో ఇళ్లలో 365, 430 చదరపు అడుగుల ఎ÷–లాట్లపై సీఎం ప్రకటించిన తాజా రాయితీల ప్రకారం అదనంగా రూ.482 కోట్ల ఖర్చును ప్రభుత్వం భరించనుంది. 300 చదరపు అడుగుల ఎ÷–లాట్‌లను కేవలం ఒక రూపాయికే ప్రభుత్వం అందించనుంది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పేదలందరికీ ఇళ్లు పథకం అమలు కోసం రూ. 935 కోట్లు ఖర్చు చేసేందుకు పాలనానుమతి ఇచ్చింది. ఇళ్ల పట్టాల పంపిణీ కోసం కొనుగోలు చేసిన భూమికి పరిహారం చెల్లింపు కోసం రూ. 935 కోట్లు విడుదల చేసింది. సీసీఎల్‌ఏ ద్వారా సంబంధిత జిల్లా కలెక్టర్లకు భూసేకరణ నిమిత్తం చెల్లింపులు చేయాల్సిందిగా ఆదేశాల్లో పేర్కొంది. విడుదలైన మొత్తంలో రూ. 88.92 కోట్లు నిర్వహణా వ్యయం కూడా ఉన్నట్టు రెవెన్యూ శాఖ పేర్కొంది.కోర్టు కేసులు వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని, న్యాయస్థానాల ముందు తగిన వివరాలు ఉంచాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశించారు. లబ్ధిదారులు ఎలా కావాలంటే.. అలా ఇళ్లు కట్టించి ఇస్తామని సీఎం చెప్పారు. ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో ముందు కెళ్లాలని సీఎం చెప్పారు. ఇళ్ల నిర్మాణం ప్రారంభించిన తర్వాత శరవేగంతో పనులు సాగాలన్నారు. దీని కోసం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యత చాలా ముఖ్యమని స్పష్టం చేశారు.

# యూరప్ దేశాలతో పోలిస్తే బ్రిటన్‌లో కరోనా మృతులు ఎక్కువే

### కొత్తగా కోరల చాస్తున్న వైరస్‌పై అధ్యయనం

లండన్,డిసెంబర్21(ఆర్‌ఎన్‌ఎ): యూరప్‌లో మిగిలిన దేశాలతో పోలిస్తే బ్రిటన్‌లోనే కరోనా మృతులు అత్యధికం. అక్కడ 62,000కు పైగా జనం మరణించారు. ఫైజర్‌ను అనుమతిస్తూనే అది తాత్కాలికమేనని బ్రిటన్ షరతు పెట్టింది. దాని ప్రకారం ప్రతి బ్యాచ్‌లో ఉత్పత్తయిన వ్యాక్సిన్‌కూ విడివిడిగా అనుమతు లిస్తారు. ఏ దశలోనైనా అది రద్దు చేసే అవకాశం కూడా వుంటుంది. అందుక్తే ÷జైర్‌కు బ్రిటన్ ఇచ్చిన అనుమతి రాజకీయపరమైనదే తప్ప, శాస్త్రీయ ప్రాతిపదిక వున్నది కాదన్న విమర్శలు కూడా వున్నాయి. బ్రిటన్ నమూనాను అనుసరించవద్దంటూ యూరప్ దేశాల్లోని నిపుణులు అక్కడి ప్రభుత్వాలను హెచ్చ రిస్తున్నారు. కరోనా ఉధృతి అధికంగా వున్నప్పుడు మన దేశం, మరికొన్ని దేశాలు రెమ్‌డెసివిర్ వినియోగానికి అనుమతిం చాయి. అది అప్పటికే వినియోగంలో వున్న యాంటీ వైరల్ ఔషధం కనుకే ఆ నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా వ్యాక్సిన్‌లను అనుమతించడం అంత తేలిగ్గా జరగదు. వేర్వేరు దశల్లో జరిపిన పరీక్షల డేటాను నిపుణులు నిశితంగా పరిశీలించాకే అది సాధ్యం. ఇదిగాక వచ్చిన డేటాపై లాన్సెట్ వంటి అంతర్జాతీయ వైద్య శాస్త్ర పత్రికల్లో ప్రపంచవ్యాప్తంగావున్న సహచర నిపుణుల సమీక్షలు జరుగుతాయి. ఆ డేటాపై వారి అభిప్రాయాలు, సందేహాలు, అభ్యంతరాలు వెల్లడయ్యాక అవస రమైతే తదుపరి పరీక్షలు జరుపుతారు. సాధారణంగా ఏ ప్రభుత్వ మైనా ఆ తర్వాతే టీకాలకు అనుమతిస్తుంది. అయిత్తే ÷జైర్‌గానీ, మోడెర్నాగానీ లాన్సెట్‌కు తమ పరీక్షల డేటాను ఇంకా పంపలేదు.

లాన్సెట్ ప్రచురించిన తొలి వ్యాక్సిన్ డేటా ఆస్ట్రాజెనెకా టీకాకు సంబంధించిందే. అది 70 శాతంమేర వ్యాధినుంచి రక్షించగలదని తేలింది. వ్యాక్సిన్‌లు అత్యంత సురక్షితమైనవని, వాటివల్ల కలిగే దుష్ఫలితాలు తక్కువని తేలితే తప్ప ఔషధ నియంత్రణ సంస్థలు అనుమతులు మంజూరు చేయవు. ప్రయోగాత్మక పరీక్షలన్నీ నిపుణుల నిత్య పర్యవేక్షణలో జరుగుతాయి. పరీక్షల సమయంలో బయటపడని సమస్యలు కూడా క్షేత్ర స్థాయిలో టీకాలిచ్చినప్పుడు ఏర్పడవచ్చు. అందుకే ఏ వ్యాక్సిన్‌కైనా అనుమతులు రావడానికి కనీసం ఒకటి రెండేళ్లు పడుతుంది. అయితే కరోనా మోగిస్తున్న చావు బాజాను చూసి బెంబేలెత్తిన బ్రిటన్ మొన్న అక్టోబర్‌లోనే చట్టాన్ని సవరించి అత్యవసర అనుమతులిచ్చే అధికారాన్ని ఔషధ నియంత్రణ వ్యవస్థకు కట్టబెట్టింది. కొత్తగా రూపొందిన ఔషధం విషయంలో అలా చేయడం అసాధ్యం. ఏ దేశమైనా పౌరుల ప్రాణాలను అత్యంత విలువైనవిగా భావిస్తుంది. వ్యాక్సిన్ తీసు కున్నవారు ఆరోగ్యపరంగా చిక్కుల్లో పడితే ఆ వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేసిన సంస్థ మాత్రమే కాదు... అనుమతించిన ఔషధ నియంత్రణ సంస్థ కూడా సమస్యలు ఎదుర్కొనక తప్పదు. బ్రిటన్ కేవలం మూడు వారాల వ్యవధిలోనే ఫైజర్ వ్యాక్సిన్‌కు అనుమతు లిచ్చింది. ఇప్పుడు అమెరికా సైతం ఆ తోవనే ఎంచుకుంది. ఔషధాన్ని అనుమతించడానికి కనీసం రెండు వారాల వ్యవధి తీసుకోవడం, ఈలోగా నిశితంగా పరిశీలించడం మన దేశంలో అనుసరిస్తున్న విధానం. ఒక విధంగా ఇది మంచిదే. ఎందుకంటే అమెరికా వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలో కరోనా తీవ్రత చాలా తగ్గింది. ఆ వైరస్ వ్యాప్తి మూడునెలల క్రితంతో పోల్చినా ఎంతో మందగించింది. రెండో దశ ముంచుకు రావొచ్చునన్న అభిప్రాయం వున్నా దాని ప్రభావం చెప్పుకోదగ్గ రీతిలో వుండకపోవచ్చని అంటున్నారు. వేరే దేశాల్లో ఇచ్చిన అనుమతుల్ని గీటురాయిగా తీసుకునే సంప్రదాయం మన దేశంలో లేదు. అయితే పరీక్షలకు సంబంధించిన డేటానూ, ఇతరచోట్ల వచ్చే ఫలితాలనూ కూడా నిపుణులు అనుమతుల ప్రక్రియలో పరిశీలిస్తారు. మొత్తానికి రాగలకాలంలో పంజా విసరడం కరోనావైరస్‌కు అంత సులభం కాదని ఇప్పుడు వ్యాక్సిన్‌ల కోలాహలం చూస్తుంటే అర్థమవుతుంది. అయితే వ్యాక్సిన్‌లు వంద శాతం సురక్షితమని అనుకోరాదన్నదే నిపుణుల హెచ్చరిక. కనుక ఏ రోగం విషయంలోనైనా ముందు జాగ్రత్తలు పాటించడవే అత్యుత్తమమని హెచ్చరిస్తున్నారు. అయితే రోజుకు దాదాపు 1100 మంది ప్రాణాలను బలిగొన్న కరోనా మహమ్మారి పీడ విరగ డైందని బ్రిటన్‌వాసులు కుదుటపడేలోపే.. ఆ వైరస్ కొత్తగా కొమ్ములు చాస్తోందన్న విషయం బ్రిటన్ వాసులకు కంఇమీద కునుకు లేకుండా చేస్తోంది. వైరస్ దెబ్బకు ఇప్పటికే రెండుసార్లు అల్లాడిపోయిన బ్రిటన్‌ను ఈ కొత్త స్ట్రెయిన్ తీవ్రంగా కలవర పెడుతోంది. ఈ ఏడాది మొదట్లో వ్యాప్తిచెందిన రకంతో పోలిస్తే.. 70 శాతం వేగంగా వ్యాప్తి చెందుతూ ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం ఉత్తర ఐర్లండ్ మినహా యూకే మొత్తం ఈ కొత్త స్ట్రెయిన్ వ్యాపించింది. దీని గుర్తింపు కూడా క్లిష్టంగా ఉంటోందని వైద్యులు చెబుతున్నారు. గతంలో యూకేలో వ్యాప్తిచెందిన రకంతో పోలిస్తే ఈ స్ట్రెయిన్ అంత ప్రాణాంతకం కాదు. నమోదవుతున్న మరణాల సంఖ్యే ఇందుకు నిదర్శనం. ఏప్రిల్ నెలలో రోజుకు 7వేల కేసులు ఉన్నప్పుడు.. మరణాలు 1100కు పైగా నమోదయ్యేవి. ఇప్పుడు కేసులు దాదాపు 40 వేలకు చేరుతున్నా మరణాలు మాత్రం రోజుకు 700 లోపే ఉండడం గమనార్హం. కాగా, క్రిస్మస్ రానుండటంతో.. ఆంక్షలను ఐదు రోజులపాటు ఎత్తివేయాలని బ్రిటన్ ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ భావించారు. కానీ, వైరస్ జన్యు పరివర్తన పరిణామాలపై ఆరోగ్య నిపుణులతో సమావేశం అయ్యాక ఆ ఆలోచన విరమించుకున్నారు.

బ్రిటన్‌లో పరిణామాలను గమనించిన యూరప్ దేశాలు అక్కడినుంచి వచ్చే విమాన సర్వీసులను రద్దు చేస్తున్నాయి. నెదర్లాండ్స్ జనవరి 1 వరకు నిలిపివేసింది. బెల్జియం రైళ్లనూ ఆపేసింది. బ్రిటన్‌తో పాటు వైరస్ కొత్త స్ట్రెయిన్ ప్రభావం తీవ్రంగా ఉన్న దక్షిణాఫ్రికా నుంచి కూడా విమానాల రాకను ఆపాలని జర్మనీ ఆలోచిస్తోంది. ఫ్రాన్స్, ఇటలీ, ఆస్ట్రేలియా కూడా ఇదే బాటలో ఉన్నాయి. భారత్ కూడా తాజా పరిణమాలను జాగ్రత్తగా పరిశీలిస్తోంది.

# డబుల్ బెడ్రూం ఇండ్లు ఆత్మగౌరవ ప్రతీకలు : మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, డిసెంబర్21: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్రూం ఇండ్లు పేదల ఆత్మగౌరవ ప్రతీకలు అని ఆర్థిక మంత్రి హరీష్ రావు అన్నారు. సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు లింగారెడ్డిపల్లిలో నిర్మించిన 25 డబుల్ బెడ్రూం ఇండ్లను హరీష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. పేదలు ఆత్మ గౌరవంగా బ్రతికేందుకు సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం తెచ్చారని తెలిపారు. లింగారెడ్డిపల్లి గ్రామస్తులు



సిద్దిపేట మున్సిపాలిటి పరిధిలోని లింగారెడ్డిపల్లిలో నిర్మించిన డబుల్ ఇళ్లను ప్రారంభించి మాట్లాడుతున్న మంత్రి హరీష్ రావు.

అదృష్టవంతులు.. త్వరలోనే దశ దిశ మారిపోతుందన్నారు. అర్హులైన నిరుపేదలకు మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఇవాళ ఇండ్లు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్, టీడీపీ హయాంలో ఇండ్ల నిర్మాణం కోసం ఇచ్చే రూ. 40 వేలు బేస్‌మెంట్ వరకు సరిపోయేవి అని తెలిపారు. అప్పుడు ఇండ్లు కడితే అప్పులపాలయ్యే వారు.. చివరకు ప్లాట్లు కూడా అమ్ముకునే వారని గుర్తు చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులపై ఒక్క రూపాయి కూడా భారం మోపకుండా ఉచితంగా ఇండ్లు నిర్మించి ఇస్తుందన్నారు. ఇండ్ల కోసం ఎవరికైనా లంచం ఇచ్చినా, తీసుకున్నా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నాలుగు లేన్ల రోడ్ ఏర్పాటు

లింగారెడ్డిపల్లిలోని ఎల్లమ్మ గుడి నుంచి చిన్న కోడూరు వరకు నాలుగు లేన్ల రోడ్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామినిచ్చారు. రూ. 30 కోట్లతో ఎల్లమ్మ గుడి నుంచి రామంచ వరకు కూడా రోడ్డుతో పాటు లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. యువత కోసం ఓపెన్ జిమ్ నిర్మిస్తామన్నారు. రంగ నాయక సాగర్ అద్భుత పర్యాటక కేంద్రంగా మారబోతుందని హరీష్ రావు పేర్కొన్నారు.

## అధికారపార్టీకి తొత్తులుగా పోలీసులు: చినరాజప్ప

కాకినాడ,డిసెంబర్21(ఆర్‌ఎన్‌ఎ): ప్రజా రక్షణలో, విధినిర్వహణలో చిత్తశుద్ధిని చూపాల్సిన పోలీస్ యంత్రాంగం పార్టీ కార్యకర్తలగా మారటం దురదృష్టకరమని మాజీ హోం మంత్రి పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప ఆరోపించారు. గుంటూరులో పోలీసు వాహనాలకు వైసీపీ రంగులు వేయడం... పోలీయుల అత్యుత్సాహం.. సిగ్గుచేటు అని మండిపడ్డారు. పాత వాహనాలకు వైసీపీ రంగులు వేసి షీ టీమ్ లకు అర్బన్ ఎస్పీ అమ్మిరెడ్డి అందజేయడాన్ని ఆయన తప్పుబట్టారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ పుట్టినరోజుకి వైసీపీ రంగులతో వాహనాలు అందజేయడం సిగ్గుచేటన్నారు. పార్టీలు ఏడైనప్పటికీ ప్రభుత్వ అధికారులు మాత్రం విధి నిర్వహణలో తమ బాధ్యతలు గుర్తెరిగి మసలుకోవాలని చినరాజప్ప హితవు పలికారు

## గన్నవరంలో అదృశ్యమైన మహిళ ఆచూకీ లభ్యం

### –కడపలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు

విజయవాడ,డిసెంబర్21(ఆర్‌ఎన్‌ఎ): గన్నవరం విమానాశ్రయంలో ఐదు రోజుల క్రితం అదృశ్యమైన వివాహిత దుర్గ ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. దుర్గ కడపలో ఉన్నట్లు దర్యాప్తు బృందాలు గుర్తించారు. దుర్గతో మాట్లాడుతున్నప్పుడు ఆమెపై భర్త సత్యనారాయణ అనుమానం వ్యక్తం చేశాడు. ఎవరితోనో వివాహేతర సంబంధం ఉందంటూ పదేపదే ఫోన్‌లో హెచ్చరించాడు. ఇంటికి రాగానే అంతు తేలుస్తానంటూ భర్త బెదిరింపులకు పాల్పడ్డాడు. మరోవైపు కువైట్‌లో ఉంటున్న కడపకు చెందిన వ్యక్తితో దుర్గకు సన్నిహిత సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. భర్త బెదిరింపుల నేపథ్యంలో కడపలో ఉన్న తన బంధువుల ఇంటికి వెళ్లాలని దుర్గకు పరిచయస్తుడు సూచించినట్లు సమాచారం. దీంతో వివాహిత దుర్గ కడపకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు.

## గ్రేటర్ వరంగల్ ఎన్నికలతో వేడెక్కుతున్న రాజకీయం

### నేతలకు గాలం వేసే పనిలో బిజెపి నేతలు

### కొండా దంపతుల దారిపై జిల్లాలో చర్చ

వరంగల్,డిసెంబర్21(ఆర్‌ఎన్‌ఎ): గ్రేటర్ వరంగల్ మున్సిపాల్ కార్పొరేషన్‌కు త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ సందర్భంగా ఓరుగల్లు రాజకీయం క్రమంగా వేడెక్కుతోంది. కాంగ్రెస్‌లో ఉన్న కొండా సురేఖ, మురళీ దంపతులు తూర్పు నియోజకవర్గంలో తమ పట్టు నిలుపుకొనేందుకు కొన్ని రోజులుగా పావులు కదుపుతున్నాయి. కొండా దంపతులు పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్లు, వారు బీజేపీలో జంప్ అంటూ ప్రచారం జరుగుతున్నది. అధికార టీఆర్‌ఎస్‌ను ఢీకొనాలంటే కాంగ్రెస్‌లో ఉంటే లాభం లేదని అనుచర గణం చెప్పటినట్లు తెలుస్తోంది. దీంతో వారు పిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం ఇంతకాలం వేచి ఉన్నారు. ఎవరు పిసిసి చీఫ్ అయినా లాభం లేదన్న వాదన ఇప్పుడు పార్టీలో ప్రచారం సాగుతోంది. అయితే క్షేత్రస్థాయిలో ఉన్న జిల్లా కాంగ్రెస్‌కు చెందిన నాయకులు పార్టీకి హ్యాండిచ్చి బీజేపీలో చేరుతున్నారు. ఇదే క్రమంలో అనేక మంది పేర్లు కూడా చర్చలోకి వస్తున్నాయి. ఆ జాబితాలో వరంగల్ జిల్లాకు చెందిన కొండా దంపతులు కూడా చేరారు. బీజేపీ నేతలతో సురేఖ, మురళీ దంపతులు టచ్‌లోకి వెళ్లారని చెబుతున్నారు. అయితే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్యం ఠాగూర్‌తో భేటీ అయ్యాక పరిస్థితులు మారినట్లు తెలుస్తోంది. అయితే దుబ్బాక, గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల తర్వాత బిజెపి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ వలకు పలువురు కాంగ్రెస్ నేతలతో పాటే కొండా దంపతులు చిక్కినట్టు సమాచారం. కొండా దంపతులు కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరబోతున్నట్టు వరంగల్ జిల్లాలో ప్రచారం జోరందుకుంది. అయితే కమలనాథుల దగ్గర కొన్ని షరతులు పెట్టినట్టు సమాచారం. తమ కుమార్తె సుస్మితా పటేల్‌కు భూపాలపల్లి అసెంబ్లీ టికెట్ అడుగుతున్నారని సమాచారం. గతంలో అధికార టీఆర్‌ఎస్‌లోనూ ఇదే డిమాండ్ చేశారు. అయితే బిజెపిలో ముందే ఇలాంటి హామీలను ఇవ్వరు. కిందటి ఎన్నికల్లోనే ఆమెను భూపాలపల్లి నుంచి పోటీ చేయించాలని చూశారు. అయితే భూపాలపల్లిలో బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ జంగారెడ్డి కోడలు చందుపట్ల కీర్తిరెడ్డి ఉన్నారు. అక్కడ జంగారెడ్డిని కాదని కొండా దంపతుల కుమార్తెకు బీజేపీ వాళ్లు టికెట్ ఇస్తారా? అన్నది ప్రశ్న. కొత్త పీసీసీ చీఫ్ ఎన్నిక కోసం కాంగ్రెస్ నేతల అభిప్రాయాలు తెలుసుకుంటున్న క్రమంలో ఇటీవల రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్యం ఠాగూర్.. కొండా దంపతులతోనూ సమావేశం అయ్యారు. ఆ సందర్భంగా బీజేపీ టాపిక్ వచ్చిందని అంటున్నారు. కాంగ్రెస్ లోనే ఉంటే వరంగల్‌లో మీకు ప్రాధాన్యం ఉంటుందని.. మున్సిపల్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలని ఠాగూర్ వారితో చెప్పినట్టు సమాచారం. అయితే బీజేపీని బూచిగా చూపించి.. కాంగ్రెస్‌లో తమ పట్టు నిలుపుకోవడం కోసం కొత్త ఎత్తుగడ ఏమైనా వేశారా అన్న ప్రచారం కూడా ఉంది. ప్రజల్లోను, వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనూ తన పట్టు సడలలేదని చెప్పడానికి తీసిన రాజకీయ అస్త్రంగా కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయంటున్నారు.

## జెడిఎస్ విలీనం ప్రచారం పుకార్లే: కుమారస్వామి

బెంగళూరు,డిసెంబర్21(ఆర్‌ఎన్‌ఎ): భారతీయ జనతా పార్టీలో జేడీఎస్‌ను విలీనం చేస్తారనేది పుకార్లేనని జేడీఎస్ నాయకుడు, మాజీ సీఎం కుమారస్వామి సోమవారం స్పష్టం చేశారు. జాతీయ పార్టీలతో కానీ, ప్రాంతీయ పార్టీలతో కానీ జేడీఎస్ విలీనం కాదు అని ఆయన తేల్చిచెప్పారు. తమ పార్టీని బీజేపీలో విలీనం చేస్తే, తనకు ముఖ్యమంత్రి పదవి ఇస్తారనేది అవాస్తవమని చెప్పారు. బీజేపీ రాజకీయ నిర్ణయాలు తాను ఎలాంటి జోక్యం చేసుకోవడం లేదు. విలీనం లేదా సంకీర్ణం గురించి తాను ఆలోచించడం లేదని కుమారస్వామి స్పష్టం చేశారు. వచ్చే రెండున్నరేళ్లు కష్టపడి పూర్తి స్థాయి మెజార్టీ తెచ్చుకునేందుకు కృషి చేస్తానని మాజీ సీఎం పేర్కొన్నారు.

## హెలిపాడ్ వద్ద సోమినాయుడును అడ్డుకున్న పోలీసులు

విజయవాడ,డిసెంబర్21(ఆర్‌ఎన్‌ఎ): కృష్ణా జిల్లాలోని తక్కెళ్లపాడులో దుర్గగుడి ఛైర్మన్ పైలా సోమినాయుడికి చేదు అనుభవం ఎదురైంది. సీఎం జగన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమినాయుడు జగ్గయ్యపేటకు వెళ్లారు. ఈ క్రమంలో తక్కెళ్లపాడులోని హెలిపాడ్ వద్దకు వెళ్తున్న సోమినాయుడును పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేకుండా లోపలికి పంపేది లేదని పోలీసులు చెప్పడంతో చేసేదేమిలేక పైలా సోమినాయుడు వెనుతిరిగి వెళ్లిపోయారు

## ఇళ్లపేరిట అవినీతికి పీట: దేవినేని ఉమ

అమరావతి,డిసెంబర్21(ఆర్‌ఎన్‌ఎ): రాష్ట్రంలో వైసీపీ నేతలు ఇళ్ల స్థలాలు, భూముల విషయంలో అవినీతికి పాల్పడుతున్నారంటూ టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ... పేదల ఇంట్లో వైసీపీ నేతల కాసుల వేట, ఇళ్ల స్థలాల పథకంలో అడుగడుగునా అవినీతి, వైకాపా నాయకుల జేబులు నింపుతున్న స్థలాల చదును పనులు. ప్రభుత్వ భూముల నుండి తెచ్చిన మట్టిని కొనుగోలు చేసినట్లు చూపి వందల కోట్ల స్వాహా. భూసేకరణ, మెరక పనుల్లో మీ ప్రజాప్రతినిధుల కుంభకోణాలపై సీబీఐ విచారణ అడిగే ధైర్యం ఉందా? అంటూ దేవినేని ఉమా ట్విట్టర్ వేదికగా సవాల్ విసిరారు.

## పల్నాటి పౌరుషం చూపిస్తాం

### –టిడిపి నేత యరపతినేని సవాల్

గుంటూరు,డిసెంబర్21(ఆర్‌ఎన్‌ఎ): జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తొడగొట్టి మీసం మెలేశారు. ఎంతగా అణిచివేస్తే అంతగా పైకి లేస్తామని సవాల్ చేశారు. పల్నాడులో జరిగిన ఓ సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పల్నాటి పౌరషాన్ని సభలో తన చేతలతో చూపించారు. నిన్న గురజాల నియోజకవర్గంలో ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీల సమస్యలు తెలుసుకునేందుకు యరపతినేని ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. వైసీపీ నాయకులు పోలీసులను అడ్డం పెట్టుకుని అరాచకాలు సృష్టిస్తూ... అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కార్యకర్తలను చిత్రహింసలకు గురిచేసి ఊరు వదలి వెళ్లిపోయేలా చేస్తున్నారని యరపతినేని ఆవేశంగా మాట్లాడారు. తమను ఇబ్బందులు పెట్టినవారిని గుర్తుపెట్టుకుంటున్నామన్నారు. మళ్లీ టీడీపీ అధికారంలోకి వస్తుందని.. అప్పుడు అందరి అంతు చూస్తామని, పల్నాటి పౌరషాన్ని చేతల్లో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి వర్ల రామయ్యతోపాటు పలువురు స్థానిక నేతలు, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌కు శుభాకాంక్షల వెల్లువ

## ఊరూవాడా కార్యక్రమాలు నిర్వహించిన నేతలు

## రక్తదాన శిబిరాలు ఏర్పాటు

## పలు జిల్లాల్లో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు

అమరావతి,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు సోమవారం తెలుగు రాష్ట్రాల్లో పలు సేవా కార్యక్రమాల చేపట్టారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్న తమ అభిమాన నేత జన్మదినం సందర్భంగా పార్టీ నేతలు పలు కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. జననేత ప్రజా రంజక పాలన వల్ల ప్రజలు సుఖ శాంతులతో జీవిస్తున్నారని, కలకాలం ఈ పాలన కొనసాగాలని కాంక్షిస్తూ పూజలు చేశారు. అలాగే రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. విప్లవాత్మక నిర్ణయాలు, చరిత్రాత్మక పథకాలతో అన్ని వర్గాల ప్రజల ఆదరణ చూరగొన్న సీఎం.. ఏడాదిన్నర కాలంలోనే 90 శాతం హామీలు నెరవేర్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. పులివెందులలో ఘనంగా నిర్వహించారు.

భాకరపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో 48 కేజీల భారీ కేక్‌ను వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి, వైఎస్ అభిషేక్‌రెడ్డి కట్ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ మెగా రక్తదాన శిబిరాన్ని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రారంభించారు. సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామంలో పార్టీ నాయకుడు వెలుగోటి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను నాయకులు కట్ చేశారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎన్. శివప్రకాశ్ రెడ్డి 700 మంది డ్వాక్రా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పులివెందులలోని బీసీ బాలికల హాస్టల్‌లో సీఎం వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ రుక్మిణీ దేవి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.రాయచోటి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఘనంగా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జకీయా ఖానం కేక్ కట్ చేశారు. పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రొద్దుటూరులో మెగా రక్త దానం శిబిరాన్ని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. జమ్మలమడుగులో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పేషెంట్లకు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అదేవిధంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రంలో పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు. మైదుకూరులో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కేక్ కట్ చేశారు. ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వీట్లు పంచి పెట్టారు. ఎమ్మెల్యేతో పాటు డీసీసీ బ్యాంక్ చైర్మన్ ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా కావలి వైఎస్సార్‌సీపీ కార్యాలయం లో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యకమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గుంటూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం జగన్ జన్మదినం సందర్భంగా శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ బోనిగల వేణు ప్రసాద్, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ వడ్రాణం ప్రసాదరావు, మహిళా మాజీ కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు. సీఎం జగన్ జన్మదినం సందర్భంగా ద్రాక్షరామ భీమేశ్వర ఆలయంలో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రపురంలో రక్తదాన శిబిరం చేపట్టారు. తిరుపతిలోని ఎస్వీయూ యూనివర్సిటీలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి నేతలు సీఎం జగన్ పుట్టిన సందర్భంగా కేక్ కట్ చేసి, భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. సీఎం జగన్ జన్మదినోత్సవ వేడుక సందర్భంగా తిరుపతి రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ విప్, తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు మోహిత్ రెడ్డి రక్తదానం చేశారు. పలువురు కార్యకర్తలు, అభిమానుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కర్నూలు జిల్లాల కల్లూరు మండలంలోని రావూరి గార్డెన్స్‌లో సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా అక్కిమి హనుమంతురెడ్డి, లక్ష్మీ కాంతరెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. బర్త్ డే కేకును కట్ చేసి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సీఎం జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. గుంటూరులో రాజేటి గురవయ్య హై స్కూల్‌లో ఎమ్మెల్యే మద్దాల గిరిధర్ ఆధ్వర్యంలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి మేకతోటి సుచరిత మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ప్రకాశం జిల్లా చీరాల మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌లో

సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చీరాల నియోజకవర్గ వైసిపి పార్టీ ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ బర్త్‌డే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. హైస్కూల్‌లో ఆమంచి కృష్ణమోహన్ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. దర్శి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలోజగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ పోల భాస్కర్ ప్రారంభించారు. రాజంపల్లి నుండి దర్శి గడియారం స్తంభం సెంటర్ వరకు అభిమానలు, కార్యకర్తలు భారీ ర్యాలీ తీశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. విజయవాడలోని వైఎస్సార్‌సీపీ నగర కార్యాలయంలో ఘనంగా సీఎం జగన్ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో నగర అధ్యక్షులు బొప్పన భవకుమార్ పాల్గొని, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బొప్పన భవకుమార్ మాట్లాడుతూ.. సీఎం జగన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తలిపారు. అంబేద్కర్, పూలే, మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్ సంక్షేమ పాలన అందిస్తున్నారని కొనియాడారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని దెందులూరు మండలంలో సీఎం వైఎస్ జగన్ పుట్టిన సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే కొఠారి అబ్బాయి చౌదరి ఆధ్వర్యంలో ప్రతి మండలంలో ఒక చోట రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. భీమవరంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పంచారామ క్షేత్రంలో సీఎం జగన్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు ప్రార్థనలు చేశారు. రెడ్ క్రాస్ భవనంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. లెప్రసి వృద్ధులకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు. గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుట్టాయిగూడెంలో ఎమ్మెల్యే తెల్లంబాలరాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి, నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు చేపట్టారు. విశాఖపట్నం జిల్లాలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా భారీ ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి, మంత్రి అవంతి శ్రీనివాసరావు, పార్టీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశాఖ ఈస్ట్ వెస్ట్ నార్త్ కన్వీనర్లు అక్రమాని విజయనిర్మల, మళ్ల విజయప్రసాద్, కేకే రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు చొక్కాకుల వెంకట్రావు, అభిమనులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి అవంతి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. సీఎం జగన్ ఏపీకి ఓ పెద్ద శక్తి అని, ఆ శక్తి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా మారిందని కొనియాడారు. రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాసంకల్ప యాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని దార్శనికునిగా సీఎం జగన్ పాలన అందిస్తున్నారని గుర్తు చేశారు. గ్రామ స్వరాజ్యం ఆకాంక్షతోనే సచివాలయ వ్యవస్థ రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు. రాబోయే 25 సంవత్సరాలు సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన వుంటుందని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఓ వ్యక్తి ప్రభుత్వ పథకం లబ్ది పొందేలా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. రక్తదానం ద్వారా విశాఖ నగరం ఏపీలో రికార్డు సృష్టించనుందన్నారు. వైఎస్సార్ క్రికెట్ కప్ ద్వారా యువతను ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీలో సీఎం జగన్ పుట్టిన రోజు పురస్కరించుకుని వైఎస్సార్ విగ్రహం ఎదుట వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు కాంతారావు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థి సంఘాల నాయకులు క్రాంతి

కిరణ్, మోహన్ బాబు, జోగరావు, ధీరజ్ పాల్గొన్నారు. పారిశుధ్య కార్మికులుకు బియ్యం పంపిణీ చేశారు. ఏపీతో పాటు హైదరాబాద్, చెన్నై, పూణెళి, బెంగుళూరుల్లోనూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఏపీలోని 175 నియోజకవర్గాల్లో రక్తదానం చేస్తున్న సంఖ్యను వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ రికార్డ్ చేస్తోంది. ఇప్పటి వరకు ప్రపంచంలో ఒకే సారి 10500 యూనిట్స్ రక్తదానం రికార్డ్‌గా ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం నమోదుతో ఆ రికార్డ్ అధిగమించే అవకాశం కనిపిస్తోంది. రక్తదానాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, స్కిల్ డెవెలెప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

తూర్పు గోదావరిలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడలకు జిల్లాలో ఘనంగా ప్రారంభమయ్యాయి. అయినవిల్లి విగ్నేశ్వర స్వామి ఆలయంలో సీఎం వైఎస్ జగన్ పేరిట ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజోలు కోఆర్డినేటర్ పెద్దపాటి అమ్మాజీ ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరయ్యారు. సీఎం జగన్‌కు మేలు జరగాలని కోరుతూ సర్వమత ప్రార్థనలు చేశారు. పలు సాంస్కృతిక, సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

అనంతపురంలో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మడకశిర మసీదులో ముస్లింలు ప్రార్థన చేశారు. ఉరవకొండలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. అనంతపురం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపీ రోడ్లు భవనాల శాఖ మంత్రి శంకర్ నారాయణ, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ శమంతకమణి కేక్ కట్ చేశారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

# నేడు జాతీయ గణిత దినోత్సవం

## రామానుజన్ జయంతికి గుర్తుగా ప్రకటన




చెన్నై,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గణిత మేధావుల్లో శ్రీనివాస రామానుజన్ ఒకరు. తన అపార ప్రతిభాపాటవాలతో గణిత శాస్త్రంలో అనేక కొత్త సిద్ధాంతాలను కనిపెట్టారు.

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా పేరు సంపాదించిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్. తమిళనాడులో ఈరోడ్‌లోని ఓ నిరుపేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కోమల మ్మాళ్, శ్రీనివాస అయ్యంగార్ దంపతులకు 1887 డిసెంబరు 22 న రామానుజన్ జన్మించారు. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభను ప్రదర్శించి ఆయిలర్ నియమాలు, త్రికోణమితికి చెందిన సమస్యలను సాధించారు.

జీఎస్ కార్ రచించిన సినాప్సిస్ ఆఫ్ ప్యూర్ మ్యాథ్‌మెటిక్స్ అనే పుస్తకం శ్రీనివాస రామానుజన్‌లోని ప్రతిభను బయటకు తీసుకొచ్చింది. ఆ పుస్తకంలో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ లాంటి విషయాలకు సంబంధించిన 6165 సిద్ధాంతాలను నిరూపించడానికి పెద్ద పెద్ద ప్రొఫెసర్‌లు సైతం నానా తంటాలు పడేవారు. అయితే వారు అర్థం చేసుకోలేకపోయిన సూత్రాలకు రామానుజన్ ఎలాంటి పుస్తకాల సహాయం లేకుండా అలవోకగా పరిష్కరించేవాడు. కుంభకోణంలోని ప్రభుత్వ కాలేజీలో చేరిన రామానుజన్ తన దృష్టి కేవలం గణితంపై కేంద్రీకరించడంతో ఎఫ్.ఎ. పరీక్షల్లో ఉత్తీర్ణుడు కాలేదు.

ఆ తర్వాత మద్రాస్‌లోని పచ్చయ్యప్ప కళాశాలలో చేరి అక్కడ అధ్యాపకుడు ఎన్.రామానుజాచారి గణిత సమస్యలను కఠినంగా చెప్తుంటే, రామానుజన్ వాటిని సులభమైన రీతిలో తక్కువ సోపానాలతో సాధించే వాడు. రామానుజన్ ప్రతిభను గుర్తించిన ప్రొఫెసర్ సింగారవేలు మొదలియార్ ఆయనతో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్‌లో క్లిష్టమైన సమస్యలపై చర్చించి వాటిని సాధించేవారు. 1909లో జానకి అమ్మాళ్‌ను అనే మహిళను రామానుజన్ వివాహం చేసుకున్నారు. మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ లాంటి విషయాలపై పరిశోధనలు కొనసాగించారు.

1913లో మద్రాస్ వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డాక్టర్ వాకర్ ఈ పరిశోధనలు చూసి ఆశ్యర్యాన్ని వ్యక్తం చేశాడు. రామానుజన్ కనుగొన్న 120 పరిశోధన సిద్ధాంతాలను ఆయన కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రొఫెసర్ గాడ్ ఫ్రెహెరాల్డ్ హార్టీకి పంపాడు. మహా మేధావులకు మాత్రమే సాధ్యమయ్యే పరిశోధన ఫలితాలను చూసిన హార్టీ రామానుజన్‌ను కేంబ్రిడ్జి యూనివర్శిటీకి ఆహ్వానించారు. 1914 మార్చిలో లండన్‌కు వెళ్లిన రామానుజన్ అక్కడ నిరంతరం గణితంపై పరిశోధనలు చేసి కొత్త సిద్ధాంతాలను కనిపెట్టారు. ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజి గౌరవం పొందిన తొలి భారతీయుడిగానూ, ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ గౌరవం పొందిన రెండవ భారతీయుడిగానూ ఆయన చరిత్రకెక్కారు. బ్రిటన్ నుంచి 1919 మార్చిలో భారతదేశానికి తిరిగి వచ్చారు.మనదేశ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన చెప్పిన రామానుజన్ అనారోగ్యంతో తన 33 వ ఏట కన్నుమూశారు. బ్రిటన్‌లో ఉన్నప్పుడు ఆరోగ్యం గురించి ఏమాత్రం లెక్కచేయకుండా గణిత పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయన ఇండియాకు వచ్చిన ఏడాది తర్వాత అంటే 1920 ఏప్రిల్ 26న అస్తమించారు. జీవిత చరమాంకంలో రామానుజన్ రాసిన మ్యాజిక్ స్క్వేర్, ప్యూర్ మాథ్స్‌కు చెందిన నెంబర్ థియరీ, మాక్ తీటా ఫంక్షన్స్ చాలా ప్రసిద్ధి పొందాయి.

వీటిని ఆధారంగా చేసుకుని కనుగొన్న స్ట్రింగ్ థియరీ, క్యాన్సర్‌పై పరిశోధనలు ఇప్పటికీ కొనసాగుతున్నా యని 1986-87 రామానుజన్ శతజయంత్యుత్సవాల్లో గణిత శాస్త్రవేత్తలు ప్రకటించారు. గణితశాస్త్రంలో రామానుజన్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది. తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నపుడు కూడా హార్డీకి 1729 సంఖ్య ప్రత్యేకతను తెలిపి ఆయన్ని ఆశ్చర్యపరిచారు. ఈ సంఘటన గురించి హార్డీ తన మాటల్లో ఇలా చెప్పారు నేనోసారి రామానుజన్‌ను చూసేందుకు ట్యాక్సీలో వెళ్ళాను. దాని నెంబరు 1729. ఈ నెంబరు చూడటానికి డల్‌గా కనిపిస్తోంది ఇది దుశ్శకునమేమీ కాదుగదా అని అన్నాను. దానికి బదులుగా రామానుజన్ ఇలా అన్నాడు ఇది చాలా ఆసక్తికరమైన సంఖ్య; రెండు సంఖ్యల ఘనాల మొత్తాన్ని రెండు వేరువేరు విధాలుగా చెప్పగలిగే సంఖ్యల్లో ఇది అన్నిటికంటే చిన్నది అని దాన్ని విశదీకరిఁచారు. రామానుజన్ స్వరాష్ట్రమైన తమిళనాడు, ఆ రాష్ట్ర వాసిగా ఆయన సాధించిన విజయాలకు గుర్తుగా ఆయన జన్మదినమైన డిసెంబర్ 22 ను రాష్ట్ర సాంకేతిక దినోత్సవంగా ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962 వ సంవత్సరంలో ఆయన 75వ జన్మదినం నాడు, సంఖ్యా శాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషిని కొనియాడుతూ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది. 2012లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. 125వ జయంతి సందర్భంగా 2014ను భారత ప్రభుత్వం జాతీయ గణితశాస్త్ర సంవత్సరంగా ప్రకటించింది

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించాలి




## నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలి

## -జిల్లా అభివృద్ధికి కేంద్రం నుండి ఎక్కువ నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తా

## -కరీంనగర్ ఎంపీ, కమిటీ చైర్మెన్ బండి సంజయ్ కుమార్



రాజన్న సిరిసిల్లా, డిసెంబర్ 21 (నేటినిజం ప్రతినిధి):ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు సరైన విధంగా అవగాహన కల్పించాలని, జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని కరీంనగర్ ఎంపీ, జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మెన్ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.

సోమవారం సిరిసిల్ల పట్టణంలోని స్వశక్తి పొదుపు భవన్ లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

విద్యా, పౌర సరఫరాలు, వైద్యం, గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయం, ఉపాధి కల్పనా శాఖ, సెస్, ఐసీడీఎస్, తదితర శాఖల జిల్లా అధికారులతో శాఖల వారీగా క్లుప్తంగా సమీక్షించారు.

ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం అయిన తర్వాత మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా చూడాలని, ప్రస్తుతం పాఠశాలలో నిల్వ చేసిన బియ్యాన్ని పాడవకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారిని చైర్మెన్ ఆదేశించారు.

ఈ- పాస్ ద్వారా పీడీఎస్ బియ్యాన్ని లబ్ది దారులకు పారదర్శకంగా అందించాలని కమిటీ చైర్మెన్ సూచించారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద జిల్లాలో 20 వేల 106 కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని, మధ్యాహ్న భోజన పథకం కింద జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 40 వేల 888 మంది విద్యార్థులకు 200 టన్నుల సన్న బియ్యాన్ని ప్రతీ నెలా అందిచడం జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల అధికారి సభ్యులకు కమిటీ తెలిపారు. ఉజ్వల యోజన పథకం ప్రస్తుతం అమలులో లేనప్పటికీ జిల్లాలో ఈ పథకానికి అర్హులైన వారి పేర్లను తనకు అందిస్తే ప్రతిపాదనలు పంపిస్తానని కమిటీ చైర్మెన్ తెలిపారు.

వైద్య, ఆరోగ్య శాఖకు సంబందించి జిల్లాలో జననీ సురక్ష యోజన పథకం కింద ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ అయిన గ్రామీణ ప్రాంతాల వారికి 700 రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 600 రూపాయల చొప్పున లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని అలాగే క్షయ వ్యాధి చికిత్స పొందుతున్న వ్యాధిగ్రస్తులకు పోషకాహార నిమిత్తం నిక్షయ్ పోషణ యోజన పథకం కింద నెలకు 500 రూపాయలు లబ్ది దారుల బ్యాంకు ఖాతాలో జమ చేశామని, కుష్టు వ్యాధి కలిగివున్న 175 మందికి పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని, కేంద్ర నిధులు నుండి 10 లక్షల రూపాయలు కోవిడ్ సంధర్భంగా మంజూరు అయ్యాయని వాటిని మాస్కులు, సానిటైజర్ కొనుగోలు కోసం ఖర్చు చేశామని జిల్లా వైద్యాధికారి కమిటీ సభ్యులకు తెలిపారు. ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేలా చూడాలని వైద్య అధికారులను కమిటీ చైర్మెన్ ఆదేశించారు.

జిల్లాలో 2020-21 ఆర్థిక సంవత్సరమునకు గాను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ డిసెంబర్ 10 తేదీ వరకు 84 వేల 958 మంది కూలీలకు 25 లక్షల 71 వేల 506 రోజులు పని దినాలు కల్పించడం జరిగిందని, సామాజిక పెట్టుబడి నిధి కోసం ఎన్ ఆర్ ఎల్ ఎం నిధులను చందుర్తి, కోనరావుపేట మండలాలకు ఒక్కో మండలానికి లక్ష రూపాయల చొప్పున నిధులు మంజూరు అయ్యాయని, జాతీయ సామాజిక భద్రతా పథకం కింద జిల్లాలో 27 వేల 74 వృద్ధాప్య, 22 వేల 506 వితంతు, 10 వేల 317 వికలాంగుల పెన్షన్లు జిల్లా ప్రజలు ప్రతీ నెలా పొందుతున్నారని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖా అధికారి కమిటీ సభ్యులకు వివరించారు. అలాగే ఉన్నతి పథకం ద్వారా 2018-19 సంవత్సరంలో 100 రోజులు పని పూర్తి చేసుకున్న కుటుంబ సభ్యుల పిల్లలకు 90 రోజుల ఉచిత భోజన వసతితో కూడిన శిక్షణ ఇచ్చి శిక్షణా కాలంలో 237/- రూపాయల స్టైఫండ్ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్ కింద 255 గ్రామ పంచాయితీలకు గాను 247 గ్రామ పంచాయితీలలో కంపోస్టు షెడ్ ల నిర్మాణ పూర్తి చేసుకోవడం జరిగిందని, మిగిలిన 8 గ్రామాలలో ఈ నెలాఖరుకల్లా పూర్తి చేస్తామని గ్రామీణాభివృద్ధి శాఖా అధికారి తెలిపారు.

వ్యవసాయ శాఖకు సంబంధించి జిల్లాలోని రైతులకు ఫసల్ భీమా యోజన పథకం యొక్క ఆవశ్యకతను అధికారులు తెలియజేయాలని కమిటీ అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశించారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద 68 వేల 778 మంది రైతు కుటుంబాలను గుర్తించి వారికి కుటుంబానికి 6 వేల చొప్పున పశువుల కొనుగోలు నిమిత్తం మంజూరు చేశామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వివరించారు.

జిల్లాలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కమిటీ చైర్మెన్ శ్రీ సంజయ్ ఆదేశించారు. ప్రతీ నెలా జాబ్ మేళాలు నిర్వహించాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారికి ఆయన సూచించారు. నిరుద్యోగుల అభిప్రాయాలను సేకరించేందుకు ఒక సర్వే చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ యోజన పథకం ద్వారా సెస్ శాఖకు 2 కోట్ల 63 లక్షల రూపాయలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయగా వాటిని 2వేల 750 సర్వీసులకు ఉపయోగించామని సెస్ అధికారులు తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ లో భాగంగా నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని చైర్మెన్ ఆదేశించారు. అలాగే సఖి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. అన్ని మండలాల సర్వ సభ్య సమావేశాలకు హాజరై సభ్యులకు అవగాహన కల్పించాలని చైర్మెన్ అన్నారు.

ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నాయని అన్నారు. ఈ సంక్షేమ పథకాల ఫలాలను ప్రతీ గ్రామంలో ప్రతీ వ్యక్తికి అందే విధంగా అధికారులు చూడాలని, ఈ బాధ్యత వారిదేనని ఆయన స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంచి అనుభవం ఉన్న, కష్టపడి పని చేసే తత్వం గల అధికారులు ఉన్నారని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని సూచించారు. పార్టీలకు అతీతంగా, కలిసి కట్టుగా ప్రజా సంక్షేమం కోసం ప్రజాప్రతినిధులు పని చేయాలని కోరారు. ప్రతీ ఆరు నెలలకు ఒకసారి ఈ దిశ సమావేశం నిర్వహించాలని, అంతే కాకుండా సమయం ఉన్నప్పుడు తదితర శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాలు కూడా నిర్వహిస్తానని ఆయన తెలిపారు. 2017 సంవత్సరానికి గాను స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా దేశంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నందుకు గాను జిల్లా కలెక్టర్, యంత్రాంగానికి ఆయన అభినందనలు తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి అరుణ జన్మదినం సందర్భంగా సమావేశం అనంతరం శాలువాతో సత్కరించి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమన్వయంతో పని చేస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో సన్నబియ్యం పాడవకుండా ఉండేందుకు అవసరం ఉన్న చోటికి తరలిస్తామని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు దాదాపు 14 వేలకు పైగా కోవిడ్ పరీక్షలు చేయడం జరిగిందని, ఇందులో మన జిల్లా ఆసుపత్రిలో దురదృష్టావశాత్తు 85 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని అన్నారు. ఎంపీ లాడ్స్ నిధుల నుండి ఇచ్చిన 10 లక్షల రూపాయల్లో కోవిడ్ వార్డు ఏర్పాటు చేయడానికి కొన్ని నిధులు వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. పంట కోత ఇంకా పూర్తి కాలేదు కాబట్టి రైతు కళ్ళాల నిర్మాణంలో జాప్యం జరుగుతుందని, ఇంకా ఎక్కడైనా కావాలని రైతులు కోరితే నిర్మించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా లబ్దిదారులకు నిధులు మంజూరు అయ్యాయని, ఇంకా ఎవరికైనా అందకుండా ఉంటే జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని అన్నారు.

ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ లు ఆర్ అంజయ్య, సత్య ప్రసాద్,జెడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి, డీఆర్డీఓ కె.కౌటిల్య, దిశ కమిటీ సభ్యులు, ఎంపీపీ లు, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం జగన్‌కు శుభాకాంక్షల వెల్లువ

## అభినందించిన అధికారులు, మంత్రులు

## పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం

అమరావతి,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతమ్ సవాంగ్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి ఆయన నివాసంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ధర్మాన కృష్ణదాస్, పెద్దిరెడ్డి, బాలినేని, ఆదిమూలపు సురేష్, తానేటి వనిత, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి, అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, తూర్పు ఇంచార్జ్ దేవినేని అవినాష్ తదితరులు హాజరయ్యారు. ఇక పుట్టినరోజు సందర్భంగా టీటీడీ వేదపండితులు ముఖ్యమంత్రి జగన్‌కి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమలో వైవి సుబ్బారెడ్డి, మంత్రి వెల్లంపల్లి పాల్గొన్నారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఉమ్మారెడ్డి వేకటేశ్వర్లు, పార్టీ నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సజ్జల రామాకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జననేత పుట్టిన రోజును స్వచ్ఛందంగా ఎక్కడికక్కడ ప్రజలు, కార్యకర్తలు పండుగలా చేసుకుంటున్నారు. ప్రజలను దగ్గరకు తీసుకున్న నాయకుడు ఇప్పుడు వారికి ధీమా ఇస్తూ పరిపాలిస్తున్నాడు. అందుకే ఈ పుట్టిన రోజు ప్రతి ఇంట్లో జరుగుతోంది. ప్రజల ఆకాంక్షలు లోతుగా అధ్యయనం చేసిన నాయకుడు కనుకే ఈ రోజు ఈ సుపరిపాలనలో భాగంగా ఏడాదిన్నరలోనే అనేక మార్పులు చేపడుతూ ప్రజలకు సంక్షేమం అందిస్తున్నారు. ఏ సమస్య లేకుండా 60 వేల కోట్ల నిధులు ప్రజల అకౌంట్‌కి చేరాయి. పారదర్శకత, అవినీతి నిర్మూలనపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారు' అని తెలిపారు.'కోవిడ్ సమయంలో అన్ని రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడితే మన రాష్ట్రం త్వరగా కొలుకుంది. ఇది చూసి అధికారులు, నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. 3000 కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ చేపట్టిన ఘనత వైఎస్ జగన్‌ది. ఈ రోజు ఒక యువ నాయకుడు పాలనను పరుగులు పెట్టిస్తున్నారు. గతంలో పవర్ కేంద్రీకృతం అయితే ఈ నాయకుడు వికేంద్రీకరణ చేసి ప్రజలకు పవర్ ఇచ్చారు. కోవిడ్ నేపథ్యంలో బ్లడ్ నిల్వలు తక్కువగా ఉన్నాయి.. అందుకే మేము ఈ రక్తదానం కార్యక్రమం చేపట్టాము. ప్రజలకు సేవ చేయండి అని మా నాయకుడు ఇచ్చిన పిలుపే ఈ సేవా కార్యక్రమాలకు నాంది. ఆయన వందేళ్ల పాటు ప్రజలకు సేవ చేస్తూ.. ఆరోగ్యాంగా ఉండాలి' అని కోరుకున్నారు.

# సీఎం జగన్‌కు ప్రధాని మోడీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ.. సీఎం జగన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు. చిరకాలం మీరు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అంటూ మోదీ ట్విట్టర్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రముఖులు, వైఎస్సార్ సీపీ నేతలు ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జగన్‌కు చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు

అమరావతి,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు 48వ పుట్టిన రోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు, అభిమానులు, ప్రజలు ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్షనేత, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సీఎం జగన్‌కు బర్త్‌డే విషెస్ తెలియజేశారు. ఈ మేరకు ట్విటర్‌లో స్పందించిన ఆయన.. 'వైఎస్ జగన్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఎల్లప్పుడూ సంతోషంగా, ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటున్నాను'. అని ట్వీట్ చేశారు

# నిరుద్యోగులను మోసగించిన వైకాపా: తులసిరెడ్డి

అమరావతి,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): నిరుద్యోగ యువతను వైసీపీ నమ్మించి మోసగించిందని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న రెండు లక్షల ముప్పైవేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొని అధికారంలోకి వచ్చాక భర్తీ చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. మేనిఫెస్టోలో వైసీపీ ప్రతి ఏడాది జనవరి 1న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి క్యాలెండరును విడుదల చేస్తామని, ప్రత్యేక హోదా అని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, బ్రాహ్మణ తదితర నిధులను అమ్మఒడికి, వాహన మిత్రకు మళ్లించడం వలన ఆయా కార్పొరేషన్ల స్వయం ఉపాధి పథకాలను అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగ పదకం కల్పించే యువనేస్తాం పథకం రద్దు అయ్యిందని తెలిపారు. యువకుడైన జగన్ పాలనలో యువశక్తి నిర్వీర్యం కావడం దురదృష్టకరమని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు.



నిర్మల్‌లో కిడ్నీ రోగుల కోసం డయాలిసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి.

# నిర్మల్‌లో డయాలిసిస్ సెంటర్

## కిడ్నీరోగులకు వరం కానుందన్న మంత్రి

నిర్మల్,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): పేదల ఆరోగ్యానికి టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ ఇస్తోందని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.

సామాన్యులకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించాలన్నదే సిఎం కెసిఆర్ ఆశయమని అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఏరియా ప్రభుత్వ దవాఖానలో నూతనంగా ఏర్పాటు చేసిన 10 పడకల కిడ్నీ డయాలసిస్ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో కిడ్నీ పేషెంట్‌లు డయాలసిస్ కోసం హైదరాబాద్ లాంటి మహా నగరాలకు వెళ్లే వారన్నారు. ఇప్పుడు నిర్మల్‌లోనే అత్యాధునిక సదుపాయాలతో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మొట్ట మొదటి డయాలసిస్ సెంటర్‌ను నిర్మల్ లోనే ఏర్పాటు చేసుకున్నామని, ఒక్క రోజుకు 40 మంది కిడ్నీ పేషెంట్‌లకు రూపాయి ఖర్చు లేకుండా డయాలసిస్ చేయొచ్చన్నారు. ఏరియా దాఖానలో హిప్ రీప్లేస్ మెంట్ సర్జరీ చేసిన డాక్టర్ మల్లికార్జున రెడ్డి కుమారుడు డాక్టర్ రఘు నందన్ రెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కరోనా లాక్ డౌన్ సమయంలో సేవలు చేసిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సత్యసాయిసేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లను మంత్రి పంపిణీ చేశారు.

# ఎస్ఐ సంతకాలను ఫోర్జరీ చేసిన ఎఎస్ఐ

## అరెస్ట్ చేసిన యాదాద్రి పోలీసులు

యాదాద్రి భువనగిరి,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన ఏఎస్ఐ శ్రీనివాస్ రావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని యాదగిరిగుట్ట సీఐ జానకి రెడ్డి తెలిపారు.

అప్పటి ఎస్ఐ సంతకాలను ఫోర్జరీ చేసినట్లు నిరూపితమైందన్నారు. సోమవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో మీడియతో మాట్లాడారు.

2017లో ఓ భూ వివాదానికి సంబంధించిన ÷నైల్ రిపోర్ట్ ను అప్పటి ఎస్ఐ, ప్రస్తుత ఆలేరు ఎస్ఐ రమేష్ సంతకాలను ఫోర్జరీ చేశాడని.. తన సంతకాలు ఫోర్జరీ జరిగాయని ఎస్ఐ రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. తమ దర్యాప్తులో ఫోర్జరీ సంతకాలు చేసినట్లు నిరూపితమైందని తెలిపారు.

ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిట్లు తెలిపారు. ఇదిలా ఉండగా తన భర్తను అరెస్ట్ చేయడం సరైంది కాదని శ్రీనివాసరావు భార్య అంటోంది. తన భర్త నిరపరాధి అని అంటూ పోలీస్ స్టేషన్ వద్ద నిరసనకు దిగింది. ప్రస్తుతం డిసిపి కార్యాలయంలో రైటర్‌గా ఆయన పనిచేస్తున్నారు.

# వినియోగదారుల మేళాకు విశేష స్పందన

**-గ్రామ స్థాయిలోనే సమస్యలను పరిష్కరిస్తాం**
**సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్**

రాజన్న సిరిసిల్లా, డిసెంబర్ 21 (నేటినిజం ప్రతినిధి): గ్రామ స్థాయిలోనే సెస్ వినియోగదారుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి




చేస్తున్నట్లు చందుర్తి సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్ అన్నారు, చందుర్తి మండలం మల్యాల గ్రామంలో విద్యుత్ వినియోగదారుల మేళా కార్యక్రమాన్ని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఇంటి మీటరు, వ్యవసాయ మీటర్ పేరు మార్పిడి కార్యక్రమం తో పాటు, సెస్ వినియోగదారుల ఓటుహక్కు కోసం ఆధార్ కార్డు, ఫోటో సేకరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా డైరెక్టర్ అల్లాడి రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడుకృషి చేస్తున్నామన్నారు, ఇంటి మీటరు పేరు మార్పిడి కోసం ఇంటి పన్ను రసీదు, వ్యవసాయ మీటర్ పేరు మార్పిడి కోసం పట్టాదారు పాస్ పుస్తకం సమర్పించాలన్నారు, నూతనంగా సెస్ లో ఓటు పొందేందుకు ఆధార్ కార్డు, ఫోటో, మీటర్ సర్వీస్ నెంబర్, సెల్ ఫోన్ నెంబర్ వివరాలతో సెస్ సిబ్బందికి అందజేయాలన్నారు, సెస్ వినియోగదారుల శ్రేయస్సుకోసం ఎల్లప్పుడు, నిరంతరం కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలోసెస్ ఏఈ మధుకర్, సిబ్బంది బ్రహ్మనీ, నాయకులు పడిగెల శ్రీనివాస్, ఈసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కోనాయిపల్లి ప్రమాదంతో అనంతపల్లిలో విషాదం



రాజన్న సిరిసిల్లా, డిసెంబర్ 21 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ గ్రామీణ మండలం కోనాయిపల్లి వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన ఐతం రవి 41 అనే వ్యక్తి మృతి చెందడంతో అనంత పల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి, రవి బిల్డింగ్ సుతారి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు, పత్తిని విక్రయించిన డబ్బులను తెచ్చేందుకు వేములవాడ పట్టణానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో వేములవాడ నుండి రుద్రంగి వైపు వెళ్తున్న కారు అతి వేగంగా వచ్చి రవి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో రవి అక్కడికక్కడే మృతి చెందాడు, రవి మరణవార్త విన్న కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి, అనంతపల్లి గ్రామంలో కూడా విషాదఛాయలు అలముకున్నాయి, మృతుడు రవికి భార్య లావణ్య, కుమారులు అరవింద్, అభిలాష్ ఉన్నారు,

# వాలీబాల్ కోర్ట్‌కు ఫ్లడ్ లైట్స్ కోసం స్థంబాల ఏర్పాటు



రాజన్న సిరిసిల్లా, డిసెంబర్ 21 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఇటీవల వాలీబాల్ క్రీడాకారులకు కోసం వాలీబాల్ కోర్ట్ ఏర్పాటు చేయటం జరిగింది అట్టి వాలీబాల్ కోర్ట్ కి రాత్రి పూట వెలుగు కోసం ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయటం కోసం స్థంబాలు ఏర్పాటు చేసి నట్టు వాలీబాల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు, అర్చరీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు, మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ చీఫ్ అడ్వైసర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పిల్లి రామచంద్రం గౌడ్ తెలిపారు. ఇట్టి అవకాశం ను వాలీబాల్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అభ్యర్థుల ను కోరారు, త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి వాలీ బాల్ టోర్నమెంట్ కు అభ్యర్థులు ఇప్పటి నుండి సన్నద్ధం కావాలి అని క్రీడాకారులకు సూచించారు.ఇట్టి స్థంబాల ఏర్పాటు కు సహకరించిన వేములవాడ పట్టణ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



సోమవారం కావడంలో వేములవాడల రాజన్న ఆలయానికి పెరిగిన భక్తుల రద్దీ

రాజన్న సిరిసిల్లా, డిసెంబర్ 21 (నేటినిజం ప్రతినిధి):రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడు తున్నది. సోమవారం కావడంతో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు బారులు తీరారు. స్వామివారి నిత్య కళ్యాణంలో పాల్గొనేందుకు చాలా మంది ఆసక్తినబర్చడంతో ఆలయ అధికారులు 164 టికెట్లు జారీచేశారు. అదేవిధంగా ఆర్జిత సేవలైన కోడె మొక్కులు, తలనీలాలు చెల్లించుకునేందుకు బారులు తీరారు. భారీగా భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాల్లో రద్దీనెలకొంది. ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి సంకేపల్లి హరికిషన్, ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్, గోలి శ్రీనివాస్ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో బాంబు స్క్వాడ్ సిబ్బంది ఆలయ పరిసరాల్లో తనిఖీలు నిర్వహించారు.

# సుపరిపాలన అందిస్తున్న సిఎం జగన్

## -జగన్ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసిన నాగిరెడ్డి

అమరావతి,డిసెబర్21(ఆర్ఎన్ఎ): సంక్షేమ రంగానికి సారధిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తూ సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ ఎం.వి.యస్. నాగిరెడ్డి అన్నారు. వెలగపూడి,రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు.సచివాలయ క్లీనింగ్ విభాగ మహిళల సమక్షంలో నాగిరెడ్డి కేక్ ను కట్ చేయించి అందరికీ పంచిపె ట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, వ్యవసాయ మిషన్ ఛైర్మన్ వైయస్ జగన్మోహన్ రెడ్డి48వ జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో డిసెంబరు 25న క్రిస్మస్ పండుగ అయితే వైయస్ఆర్,జగన్ అభిమానులకు మాత్రం నాలుగు రోజుల ముందే ఒక పండుగ వచ్చింది,అదే జనవరి 14న సంక్రాంతి పండుగ అయితే 21 రోజుల ముందే రాష్ట్ర రైతులందరికీ ఒక పండుగ వచ్చిందని అన్నారు.అదే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ పుట్టిన రోజు పండుగని అన్నారు.

దివంగత సిఎం వైయస్ఆర్ ఉన్నంత కాలం జగన్మోహన్ రెడ్డి ఒక బంగారు పళ్ళెంలో పుట్టి పెరిగారని నాగిరెడ్డి అన్నారు.జగన్ పుట్టిన రోజు అంటే రాజశేఖరరెడ్డి కుటుంబంతో పాటుగా, పులివెందుల్లో ఒక పండుగ వాతావరణం ఉంటుదన్నారు. అప్పట్లో వైయస్ఆర్ సమక్షంలో జగన్ జన్మదిన వేడుకలను కుటుంబ సమేతంగా,ప్రజల మధ్య జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుండేదని అన్నారు. దురదృష్ట వశాత్తు వైయస్ఆర్ 2009లో అకాల మరణంతో ఆ ఏడాది ఎటువంటి పుట్టిన రోజు వేడుకలను జగన్ జరుపుకోలేదని అన్నారు. ప్రతిపక్షంలో ఉండగానే జగన్ తొలిసారిగా తన రాజకీయ జీవితంలో మొట్టమొదటి పుట్టిన రోజును గతంలో ఎన్నడూ లేని విధంగా 2010లో కృష్ణా జిల్లా ఇసుక తెన్నెల మధ్య 'రైతుదీక్ష' చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ తరువాత ఏడాదిలో జగన్ తన పుట్టిన రోజున ఢిల్లీలో రైతు సమస్యలపై మాట్లాడేందుకు వెళ్ళినప్పటికీ అక్కడా అప్పటి అధికార పార్టీ నాయకులు అపాయింట్ ఇవ్వనీయకుండా చేశారని అన్నారు. పుట్టిన రోజు వేడుకల నాడు కూడా జగన్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేశారే తప్ప ఏ నాడు తను ఆడంబరాలకు పోలేదన్నారు. రైతుల సంక్షేమం కోసం,విద్య,వైద్యం,ఉపాధి అన్నింటిపై దృష్టి సారిస్తూ సుమారు రూ.77వేల కోట్లు సంక్షేమానికి కేటాయించారన్నారు. ఆయన సంక్షేమానికి సారధి అని కొనియాడారు. రాజకీయాల్లో కూడా విలువైన రాజకీయాలు నడుపుతున్నారని అన్నారు.

# వ్యవసాయ చట్టాలతో మార్కెట్లకు మంగళం

**మంత్రి నిరంజన్ రెడ్డి ఆందోళన**

నల్లగొండ,డిసెబర్21(ఆర్ఎన్ఎ): కేంద్ర వ్యవసాయ చట్టాలతో మార్కెట్ కమిటీలు, వ్యవసాయ మార్కెట్లు నామమాత్రంగా, అనామకంగా కునారిల్లిపోతాయని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. అంతిమంగా రైతులు నానా అవస్థలు పడుతారని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. నల్గొండ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారమహోత్సవంలో పాల్గొని నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బొర్రా సుధాకర్‌తో పాటు పాలకవర్గం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో సీఎం కేసీఆర్ రైతుల బాధలను తీర్చి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాతున్నారని తెలిపారు. వ్యవసాయానికి సగానికిపైగా బ్జడెట్‌లో ఖర్చు పెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నేడు తెలంగాణలో వలస పోయిన వారు సొంతూళ్లకు తిరిగివచ్చి వ్యవసాయాన్ని చేస్తున్నారని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం రైతుల జేబులకు చిల్లులు పెట్టి కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. పేదలకు ఒక్క పూట భోజనం కూడా దొరక్కుండా, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే పెను ప్రమాదం ఈ కొత్త వ్యవసాయ చట్టంతో ఉందన్నారు. ఈ చట్టాలను రద్దు చేసేంత వరకు రైతులు ఉద్యమించాలన్నారు.

# భరతమాత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

**(22 డిసెంబర్ 'జాతీయ గణితశాస్త్ర దినం' సందర్భంగా)**

ప్రపంచ ప్రఖ్యాత భారతీయ గణితశాస్త్రజ్ఞులు ఆర్యభట్టా, బ్రహ్మగుప్త, సత్యేంద్రనాథ్ బోస్, పి సి మహలోబిస్, మహవీర, భాస్కర-ఎఎ లాంటి పరమ మేధావుల సరసన చేరిన బాలమేధావి శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజును పురస్కరించుకొని 2012 నుండి ప్రతియేటా భారతదేశవ్యాప్తంగా 'జాతీయ గణితశాస్త్ర దినం' ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నది. 22 డిసెంబర్ 1887న ఎరోడ్, తమిళనాడులోని నిరుపేద అయ్యంగార్ బ్రాహ్మణ కుటుంబంలో శ్రీనివాస రామానుజన్ జన్మించారు. 18 మరియు 19వ శతాబ్దపు ప్రఖ్యాత గణితశాస్త్రజ్ఞులైన యూలర్ మరియు జాకోబిల సరసన నిలిచిన గణిత మేధావిగా శ్రీనివాస రామానుజన్‌కు ప్రపంచ గణిత వేదికలో పేరుంది. సాంప్రదాయ పాఠశాల విద్య లేనప్పటికీ, తన 12వ ఏటనే అద్భుత గణిత ప్రతిభను కనబరిచిన రామానుజన్ త్రికోణమితిలో పలు సిద్ధాంతాలను ప్రతిపాదించి బాల గణిత మేధావిగా మెప్పు పొందారు. 1904లో ఉన్నత పాఠశాల విద్య పూర్తి చేసి, ఇతర సబ్జెక్టుల్లో పట్టు లేని కారణంగా స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించినప్పటికీ కుంబకోణం ప్రభుత్వ కళాశాలలో చేరలేక పోయారు. కడుపేదరికం మరియు ఇతర సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించని కారణంగా కళాశాల విద్య పూర్తి చేయలేక డిగ్రీ పట్టాకు దూరమైనారు. రామానుజన్ గణితశాస్త్ర ప్రతిభతో మద్రాస్ గణితశాస్త్రజ్ఞుల దృష్టిని ఆకర్షించారు. ఇల్లు గడవడం కష్టం కావడంతో 1912లో మద్రాస్ పోర్ట్ ట్రస్ట్ లో గుమాస్తాగా చేరారు. తన గణితశాస్త్ర ప్రతిపాదనలను బ్రిటీష్ నిపుణులకు పంపించి, కేంబ్రిడ్జ్ గణిత శాస్త్రజ్ఞుడు మరియు ఆక్సఫర్డ్ యూనివర్సిటీ ఆచార్యుడైన జి హెచ్ హార్డీ దృష్టిలో పడ్డారు. హార్డీ చొరవతో 1917లో లండన్ ట్రినిటీ కళాశాలలో చేరిన రామానుజన్ అనంత శ్రేణులకు (ఇన్ఫినిటీ సీరీస్) సంబంధించిన పలు సిద్ధాంతాలు ప్రతిపాదించారు. శ్రీనివాస రామానుజన్ స్వల్ప జీవితకాలంలో 3900 గణిత /సిద్ధాంతాలుసూత్రాలను/ సమీకరణాలను ప్రతిపాదించారు. వీటిలో కొన్నింటిని ఇప్పటికీ అర్థం చేసుకొనుటలో గణితశాస్త్ర సమాజం సఫలం కాలేదు. అతి చిన్న వయస్సులోనే లండన్ మాథమెటికల్ సొసైటీ, ఫెల్లో ఆఫ్ రాయల్ సొసైటీ(యఫ్‌ఆర్‌యస్)ల్లో సభ్యత్వం పొందడమే కాకుండా బియస్‌సి డిగ్రీ పట్టా పొందారు. లండన్ వాతావరణం మరియు ఆహార అలవాట్లు నచ్చని కారణంగా ఆరోగ్యం క్షిణించడంతో 1919లో ఇండియాకు తిరిగి వచ్చారు. క్షయవ్యాధి ముదరడంతో తన 32వ ఏట 26 ఏప్రిల్ 1920న తుది శ్వాస విడిచారు.

బాల్యం నుండే అపార గణితశాస్త్ర ప్రతిభను ప్రదర్శించిన శ్రీనివాస రామానుజన్ భిన్నాలు (ఫ్రాక్షన్స్), అనంత శ్రేణి (ఇన్ఫనైట్ సీరీస్), సంఖ్యా సిద్ధాంతం (నంబర్ థియరీ), గణిత విశ్లేషణలు (మాథమాటికల్ అనాలిసిస్) లాంటి రంగాల్లో విశేష కృషి చేశారు. శ్రీనివాస రామానుజన్ ముఖ్య ప్రతిపాదనల్లో రామానుజన్ థీటా ఫంక్షన్, పార్టిషన్ ఫార్ములాలు, డైవర్జంట్ సీరీస్, రామానుజన్ ప్రైమ్, రీమన్ సీరీస్, ఎలిప్టికల్ ఇంటెగ్రల్స్, హైపర్ జియోమెట్రిక్ సీరీస్, జీటా ఫంక్షనల్ ఈక్వేషన్స్ మరియు మాక్ థీటా ఫంక్షన్ లాంటివి వస్తాయి. 1729 సంఖ్యను 'హార్డీ రామానుజన్ సంఖ్య' అని అంటారు. శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు 22 డిసెంబర్‌న జాతీయ గణితశాస్త్ర దినం సందర్భంగా విద్యాలయాల్లో (పాఠశాల,కళాశాల మరియు విశ్వవిద్యాలయాలు) గణితశాస్త్రం ప్రాధాన్యత, శాస్త్ర అవగాహన, గణితం పట్ల భయాన్ని తొలగించడం, ప్రేరణ కలిగించడం లాంటి కార్యక్రమాలను చేపట్టాలి. నేటి ఆధునిక విద్యలో సైన్స్, టెక్నాలజీ, సోషల్, కామర్స్ రంగాలన్నింటిలో గణితశాస్త్ర మౌలిక పరిజ్ఞానం తప్పనిసరి అవుతున్నది. గణితం పట్ల ఆసక్తి పెరుగుటకు విద్యార్థులకు తగు శిక్షణలు ఇవ్వాలి. సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవడం, ప్రాక్టీసు చేయడం, సమాధానం కోసం తొందర పడకుండా దశల వారీగా సాధన సాగడం, గణిత నైపుణ్యాలను పెంచుకోవడం, సందేహాలను సత్వరమే నివృత్తి చేసుకోవడం, సాధారణంగా చేసే పొరపాట్లను గుర్తించడం లాంటివి గణితశాస్త్రం పట్ల ఆసక్తిని పెంచుతాయి. గణితశాస్త్రానికి భయ పడితే, అసలే అర్థ కాకుండా మె?దటికే మోసం జరుగవచ్చు.

32 సంవత్సరాల్లోనే ప్రపంచ ప్రఖ్యాత గణితశాస్త్రవేత్తగా గుర్తింపు పొందిన శ్రీనివాస రామానుజన్‌ను నేటి యువత 'భారత గణిత రత్న'గా పూజిస్తూ, వారి జీవితాన్ని ఆదర్శంగా చేసుకొని తమ తమ రంగాల్లో మేధావుల స్థాయికి ఎదగడానికి కృషి చేస్తారని ఆశిద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# మద్యం మత్తులో రోడ్డు ప్రమాదం.. నిండు ప్రాణం బలి..,

**ట్రాఫిక్ నియమాలను పాటించండి**
**వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి -టౌన్ ఇన్స్పెక్టర్ వెంకటేష్**

రాజన్న సిరిసిల్లా, డిసెంబర్ 21 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణ పరిధిలో ని కోనాయిపల్లి శివారులో నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం లో చెందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన అయితం రవి అక్కడికక్కడే మృతి చెందిన ఘటనలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు. వివరాలు..రవి పని నిమిత్తం సిరిసిల్ల వెళ్లి తన మోటారు సైకిల్ పై తిరుగు ప్రయాణం లో కొనాయిపల్లి గ్రామ శివారులోకి దాదాపు రాత్రి 7గంటల సమయం లో చేరుకోగా వెనక నుండి ఒక కార్ అతివేగం తో రవి నడుపుచున్న మోటార్ సైకిల్ ని ఢీకొట్టగా తీవ్ర గాయలతో రోడ్డు పక్కన పడి అక్కడికక్కడే చనిపోయాడు. కార్ నడుపుచున్న డ్రైవర్ సీట్ బెల్ట్ పెట్టుకోవటం వల్ల ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకుని ప్రాణాలతో బయట పడ్డాడు. ఈ సంఘటన తో రవి వాళ్ళ కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటన గురించి ఇన్స్పెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ డ్రైవర్ మద్యం సేవించి అతివేగం గా నడపటం వల్లనే ప్రమాదం జరిగింది అని ఇలాంటి ఘటన ను చట్ట పరిభాష లో "నేరపూరిత నరహత్య హత్య కాదు" అని పిలుస్తారు అని శిక్ష కచ్చితంగా పడుతుంది అని,మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని ఎంత చెప్పిన పేడచెవిన పెడితే ఇలాంటి సంఘటనలు జరుగుతాయి అని అది మీకు మరియు ఎదుటి వారి ప్రాణాల మీదకు వస్తుంది అని, ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షితం గా ఇళ్ళు చేరుకోవాలి అని ఇలాంటి ఘటన చూసి అయిన వాహనదారులు మారాలి అని,పునరావృతం కాకుండా చూసుకోవాలి అని కోరారు. అదేవిదంగా వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అని కోరారు.

# రైతు వ్యతిరేక చట్టాల రద్దు కోసం ఉద్యమించాలి



నల్లగొండ. డిసెంబర్ 21: : కేంద్ర వ్యవసాయ చట్టాలతో మార్కెట్ కమిటీలు, వ్యవసాయ మార్కెట్లు నామమాత్రంగా, అనామకంగా కునారిల్లిపోతాయి. అంతిమంగా రైతులు నానా అవస్థలు పడుతారని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. నల్గొండ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారమహోత్సవంలో పాల్గొని నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బొర్రా సుధాకర్‌తో పాటు పాలకవర్గం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాటాడుతూ..తెలంగాణలో సీఎం కేసీఆర్ రైతుల బాధలను తీర్చి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాతున్నారని తెలిపారు.

వ్యవసాయానికి సగానికిపైగా బడ్జెట్‌లో ఖర్చు పెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

నేడు తెలంగాణలో వలస పోయిన వారు సొంతూళ్లకు తిరిగివచ్చి వ్యవసాయాన్ని చేస్తున్నారని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం రైతుల జేబులకు చిల్లులు పెట్టి కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు.

పేదలకు ఒక్క పూట భోజనం కూడా దొరక్కుండా, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే పెను ప్రమాదం ఈ కొత్త వ్యవసాయ చట్టంతో ఉందన్నారు.

ఈ చట్టాలను రద్దు చేసేంత వరకు రైతులు ఉద్యమించాలన్నారు.

# తెలుగులో ఒరిజినల్ కామెడీ షో, శ్రీ కామ్‌దేవ్ ప్రసన్నను ప్రారంభించిన హంగామా ప్లే




హైదరాబాద్, డిసెంబర్, 21: హంగామా డిజిటల్ మీడియా కు సొంతమైన సుప్రసిద్ధ వీడియో ఆన్ డిమాండ్ ప్లాట్‌ఫామ్, హంగామా ప్లే నేడు తెలుగులో ఒరిజినల్ కామెడీ షో 'కామ్‌దేవ్ ప్రసన్న'ను ప్రారంభించింది. అమ్మాయింటే సిగ్గుపడే 35 ఏళ్ల వయసున్న సిగ్గరి మిలింద్ యొక్క దురదృష్టం చుట్టూ ఈ షో తిరుగుతుంటుంది. దైవం జోక్యం తప్పుగా జరగడంతో, ప్రేమ ప్రతిరూపమైన భగవంతుడు కామ్‌దేవ్‌ను మిలింద్‌కు సహాయపడాల్సింది గా భూమికి పంపుతారు. దీనితో మిలింద్ జీవితం హాస్యాస్పదంగా మారుతుంది, అయినప్పటికీ ఈ ప్రక్రియలో భగవంతుడు అతని స్నేహితునిగా మారతాడు. నేటినుంచి ఈ షో హంగామా ప్లే భాగస్వామ్య నెట్‌వర్క్‌లపై లభ్యమవు తుంది. వినియోగదారులు హంగామా ప్లే యాప్‌ను గుగూల్ ప్లే, యాపిల్ ప్లే స్టోర్ హువే యాప్ గ్యాలరీలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ షో అత్యంత సిగ్గరి అయిన మిలింద్ కథను అనుసరి స్తుంది. ఇతను అమ్మాయిల తో అస్సలు మాట్లాడడు. అతని తల్లి అయితే ఇతనికి తగ్గ అమ్మాయిని తన జీవితంలో చూడలేమోనని ఆందోళన చెందుతుండటమే కాదు, కృష్ణ భగవానుని తన కుమారునికి సహాయ పడవలసినదిగా ప్రార్థిస్తుంటుంది. అత్యంత హాస్యాస్పదమైన పరిస్థితిలో యమధర్మరాజు సహాయకుడు అయిన చిత్రగుప్తుడు ఆమె ప్రార్థనలు విని, మిలింద్‌కు సహాయంగా భగవంతుడైన కామ్‌దేవ్‌ను పంపాలని నిర్ణయిం చుకుంటాడు. ఈ ఇద్దరూ బలీయమైన బంధం ఏర్పరుచుకోవడంతో పాటుగా అసలైన స్నేహాన్ని కనుగొంటారు. ఈ షోలో భౌ కదమ్, సాగర్ కరాండీ, భాగ్యశ్రీ మోతీ, వినయ్ యెదేకర్ ఆశా షెలర్ నటించగా, అసాధారణ పరిస్థితులను వినోదాత్మంగా చూపడమే శ్రీ కామ్‌దేవ్ ప్రసన్న. అద్భుతమైన ప్రదర్శనలుతో కూడిన ఈ షో ఖచ్చితంగా తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. మా ప్లాట్‌ఫామ్‌పై గణనీయమైన తోడ్పాటును తెలుగు అందిస్తుంది ఈ భాషలో పలు ఒరిజినల్ షోలను ప్రారంభించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము రాబోయే సంవత్సరం నాటికి ఈ ప్రాంతంలో మా వినియోగదారుల సంఖ్యను రెండు రెట్లు వృద్ధి చేసుకోవాలని లక్ష్యంగా చేసుకున్నాం" అని అన్నారు. నిఖిల్ రాయ్‌బోలీ, కో ఫౌండర్ అండ్ సీఈవో కేఫ్ మరాఠీ మాట్లాడుతూ "కేఫ్ మరాఠీ వద్ద మా లక్ష్యం వినోదాత్మకంగా ఉంటూనే ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా కంటెంట్‌ను తీర్చిదిద్దడం. శ్రీ కామ్ దేవ్ ప్రసన్న ఓ కామెడీషో. మొదటి సీన్ నుంచి వీక్షకులకు ఆసక్తిని ఇది రేకె త్తిస్తుంది. హంగామా ప్లేతో కలిసి పనిచే యడం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది తెలుగు వీక్షకు లకు ఈ షో ద్వారా చేరుకోగలదని ఆశిస్తున్నాము"అని అన్నారు. ఈ షో ఇప్పుడు హంగామా ప్లే, హంగామా యొక్క వీడియో ఆన్ డిమాండ్ ప్లాట్‌ఫామ్‌పై ప్రసారం అవుతుంది. శ్రీ కామ్‌దేవ్ ప్రసన్న ఇప్పుడు ఎంఎక్స్ ప్లేయర్‌పై హంగామా ప్లే , ఎయిర్‌టెల్ ఎక్స్‌ట్రీమ్ యాప్, వీ మూవీస్ అండ్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, టాటా స్కై బింగీ, డిష్‌స్మార్ట్ స్టిక్, డీ2హెచ్ స్ట్రీమ్, డిష్‌స్మార్ట్‌హబ్, ఐఎస్‌పీలు అయినటువంటి మేఫ్ బేలా బ్రాడ్‌బ్యాండ్, అలయన్స్ బ్రాడ్‌బ్యాండ్, యాక్ట్ ఫైబర్‌నెట్, నెట్‌ప్లస్ స్మార్ట్ టీవీలు అయిన టీసీఎల్, ఒన్‌ప్లస్ టీవీ, సోనీ బ్రావియా, సీవీటీఈ, తోషిబా, క్లౌడ్ వాకర్‌లలో కూడా ప్రసారమవుతుంది. అదనంగా షావోమీతో హంగామా యొక్క భాగస్వామ్యంతో వినియోగదారులు ఈ షోను ఎంఐ టీవీపై హంగామా ప్లే ద్వారా చూడవచ్చు,

# అభివృద్ధికి ఆకర్శితులై టీఆర్‌ఎస్‌లో చేరికలు: మంత్రి

కరీంనగర్,డిసెంబర్21(ఆర్ఎన్ఎ): అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి టీఆర్ఎస్‌లో చేరుతున్నారని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో పెగడపల్లి, ఆరవెల్లి గ్రామాల నుంచి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 50 మంది యూత్ సభ్యులు టీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశం అభివృద్ధి జరగాలంటే దేశంలో కొత్త పరిశ్రమలు స్థాపించాలని కాగా, 2014లో కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 శాతం వృద్ధి రేటు 5 శాతానికి దిగజారింద న్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు.

# గొప్ప పెయింటింగ్ మాత్రమే కాదు, సురక్షితమైంది ఏషియన్ పెయింట్స్




హైదరాబాద్, డిసెంబర్ 21: ప్రస్తుతం కొనసాగుతున్న మహమ్మారి కారణంగా తమ పెయింటింగ్ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. సరైన హోమ్ పెయింటింగ్ భాగస్వామిని ఎంచుకోవడం వినియోగదారులకు అత్యంత ముఖ్యమైంది. పరిపూర్ణమైన షేడ్ కాంబినేషన్స్ ను ఖరారు చేయడం మొదలుకొని అన్ని విధాలైన భద్రత చర్యలు, పెయింటింగ్ ప్రొటోకాల్స్ పాటించడం.

సహఅనుభూతి చెందే బ్రాండ్ గా ఏషియన్ పెయింట్స్, ఈ మహమ్మారి సమయంలో తమ ఇళ్లకు పెయింటింగ్ వేయించుకోవడానికి సంబంధించి మారుతున్న అవసరాలు వినియోగదారుల భావోద్వాగాలను అర్థం చేసుకోగలదు. ఏషియన్ వినియోగదారులకు పర్యవేక్షణ ఉండే సేఫ్ పెయింటింగ్ సర్వీస్‌ను అందిస్తున్నారు. ఏషియన్ పెయింట్స్ సేఫ్ పెయింటింగ్ సర్వీస్‌తో ప్రతి ఒక్కరు కూడా తమ ఇల్లు ఇక సురక్షితమని, నిపుణుల చేతిలో ఉందని ధైర్యంగా ఉండవచ్చని ఏషియన్ పెయింట్స్ ఎండీ, సీఈఓ అమిత్ సింగ్లే అన్నారు.. ఈ సర్వీస్ ఒక ప్రత్యేక సూపర్ వైజర్‌ను అందిస్తుంది. అన్ని సురక్షిత ప్రొటోకాల్స్ పాటించేలా ఆయన చూసుకుంటారు. పని చేసే ప్రాంతాన్ని పూర్తిగా శానిటైజ్ చేస్తారు. ఆయన పర్యవేక్షణలో పెయింటర్ల జట్టు లోపరహిత ఫినిష్ ను అందించేందుకు గాను ఆధునిక మెకనైజ్డ్ ఉపకరణాలను వినియోగిస్తుంది. సరికొత్త టీవీసీలో ఇదంతా కూడా ఓ జంట, వారి పొరుగువారు, ఏషియన్ పెయింట్స్ సేఫ్ పెయింటింగ్ సర్వీస్ సూపర్ వైజర్ ద్వారా హాస్యభరితగాథ కింద చెప్పడం జరిగింది. పెయింటింగ్ కు సంబంధించి ప్రతీ ఒక్క అంశం బాధ్యతను ఆ సూపర్ వైజరే తీసుకుంటారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక వినియోగదారులను ఉద్దేశించి రూపొందించిన ఈ క్యాంపెయిన్ అనేది టీవీసీ, ట్రేడ్, డిజిటల్, సోషల్ మీడియా విశిష్టతలతో కూడుకొని ఉంది. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ ఎండీ, సీఈఓ అమిత్ సింగ్లే మాట్లాడుతూ, "ఇబ్బందిరహిత, గొప్ప పెయింటింగ్ అనుభూతిని అందించడంలో ఏషియన్ పెయింట్స్ ఎప్పుడూ ముందుంటుంది. బాధ్యతాయుత సంరక్షణ వహించే బ్రాండ్‌గా మేము, ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటి యజమానుల ఆందోళనలను అర్థం చేసుకోగలుగుతాం. అందుకే సేఫ్ పెయింటింగ్ సర్వీస్‌ను ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు.

# లెనెక్స్ ఇండియాకు 2020 గోల్డెన్ పీకాక్ ఆక్యుపేషనల్ సేఫ్టీ అవార్డు




ముంబై, డిసెంబర్, 21: స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీ (లాన్క్సెస్) ఇండియా 2020 సంవత్సరానికి గాను వృత్తిపరమైన ఆరోగ్యం భద్రత రంగంలో దాని నిబద్ధత ముఖ్యమైన విజయాలు కోసం ప్రతిష్టాత్మక గోల్డెన్ పీకాక్ ఆక్యుపేషనల్ హెల్త్ సేఫ్టీ అవార్డును గెలుచుకుంది. దాని ఉద్యోగులు సమాజం యొక్క ఆరోగ్యం భద్రతను పరిరక్షించడం మొదటి ప్రాధాన్యతగా ఉంది. సమూహ మార్గదర్శకాలు చట్టపరమైన అవసరాలకు అనుగుణంగా ఉత్పాదక కర్మాగారాల సురక్షితమైన ఎలాంటి నష్టం లేని ఆపరేషన్ సంస్థ విజయానికి ముఖ్యమైన అవసరం. 'జీరో ప్రమాదాలు' లక్ష్యాన్ని సాధించడానికి భద్రతా పద్ధతులు, ప్రవర్తనలు పరిస్థితులను నిర్ధారించడానికి నిరంతరం మెరుగుపరచడానికి పైస్థాయిలలోని అధికారులు ఉద్యోగులు కలిసి పనిచేస్తున్నారు. రసాయన పదార్థాలు నిర్వహించడం సాంకేతిక పరికరాలతో పనిచేయడం ప్రాథమికంగా ఆరోగ్యం భద్రతా ప్రమాదాలను కలిగి ఉంటుంది.సంస్థలను నిర్వహిస్తున్న 33 దేశాలలో, సంస్థ ఈ నష్టాలను ప్రమాద సంభావ్యతను క్రమపద్ధతిలో గుర్తిస్తుంది ఇప్పటికే ఉన్న క్రొత్త సౌకర్యాల కోసం నిర్వచించిన నివారణ రక్షణ చర్యలను అమలు చేయడం ద్వారా వాటిని తగ్గిస్తుంది. సంస్థ యొక్క నిర్వహణ వ్యవస్థ చట్టపరమైన అవసరాలు ఉత్తమ పారిశ్రామిక పద్ధతుల ఆధారంగా రూపొందించబడింది. ఈ అవార్డును డిసెంబర్ 15, మంగళవారం వర్చువల్ వేడుకలో, భారతదేశ గౌరవనీయ కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల భారీ పరిశ్రమలు ప్రభుత్వ సంస్థల సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, గిరీష్ చంద్ర ముర్ము, ఐఎఎస్, కంప్ట్రోలర్, భారత ఆడిటర్ జనరల్, మిస్టర్ మార్క్ మిల్లర్ , ప్రెసిడెంట్ (అసోసియేషన్ ఆఫ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్), ఇతర ముఖ్య ప్రముఖుల సమక్షంలో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వ్యాఖ్యానిస్తూ, 2020-21 సంవత్సరానికి సిఐఐ యొక్క నేషనల్ కెమికల్స్ పెట్రోకెమికల్స్ కమిటీ వైస్ చైర్‌గా ఇటీవల నియమితులైన లాన్క్సెస్ ఇండియా వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వద్ద భద్రత సుస్థిరతపై ఉప కమిటీ అధిపతి అయిన నీలంజన్ బెనర్జీ ఇలా వ్యాఖ్యానించారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.